**Title page 4**

Regd/ Mp/ VJ/057/2006-2008 RNI No. 32106/76

**LICENCED TO POST WITHOUT PRE-PAYMENT**

**PMG/VJ/PWPP/9/2006-2008 DTD/8-3-2006 AT VIJAYAWADA-10**





లిటిల్ ఏంజెల్స్ హోమ్ లోని బాలికలు, బాలురు, క్రిస్మస్, నూతన సంవత్సర సందర్భంగా నూతన వస్త్రాలతో మీ అందరికీ వందనాలు చెబుతున్నారు.

**Title page 1**

ఫిబ్రవరి 2007

# స్పందన

ఆధ్యాత్మిక మాసపత్రిక



**నా ఆశలు తీర్చిన యేసయ్యా - నిను స్తోత్రించెదనయ్యా**

**స్తుతింతును కీర్తింతును నిన్నే నా యేసయ్యా**

- దేవగానాలు రెండో ఆల్బమ్‌లోని స్తుతి పాట పల్లవి

**Title page 2**




దైవజనులు ఆరార్కే గారిని సన్మానిస్తున్న రెవ. డా. సుదర్శ మోజెస్ గారు మరియు క్వైయర్







మహాసభలకు హాజరైన ప్రజలలో కొంత భాగం ఇన్‌సెట్‌లో ఆచార్య ఆరార్కే, డా. దేవ

**Title page 3**




చల్లాపల్లి సభల వేదికపై దైవజనులు






చల్లాపల్లి - శాంతి, సువార్త మహాసభలకు హాజరైన ప్రజలలో కొంత భాగం



విరిగినలిగిన హృదయంతో ప్రభువు పాదాలచెంత కన్నీటితో - ప్రియ సోదర, సోదరీలు

# స్పందన

ఆధ్యాత్మిక మాస పత్రిక

31 సంవత్సరాలుగా దేవుని అపార కృపలో 1976 - 2007

*The largest circulated Telugu Spiritual monthly since 31 years*

ఫిబ్రవరి 2007 సంపుటి 31 సంచిక 2


వ్యవస్థాపక, ప్రధాన సంపాదకులు : ఆచార్య ఆరార్కే మూర్తి

ప్రచురణకర్త, సంపాదకులు : డా॥ దేవసహాయం దండల

గౌరవ సంపాదకులు : డా॥ జ్ఞాన భాస్కర్

సంపాదక వర్గం : బ్రదర్ జి. దేవరాజు, బ్రదర్ కె. పరమానందం, బ్రదర్ ఎన్. దేవానంద్, రెవ. కె.జాన్‌మోజెస్, శ్రీమతి ఎన్. లిల్లీ భాస్కర్, బ్రదర్ ఆర్. భూషణం

సహాయ సంపాదకులు : బ్రదర్ డి. ఎఫ్రాయిం, బ్రదర్ దేవిడ్ అబ్రహాం


ఈ సంచికలో...


పవిత్రీకరణ

నడుచుట

క్షమాపణ (బాలస్పందన)

క్రిస్మసు విందు (సేవాసమాచారములు)

దానియేలు దైవభక్తి

యౌవనుల యెడల .... (యువస్పందన)

నాకాళ్లను లేడి కాళ్లగా జేసి .... (సాక్ష్యం)

బైబిలు సిద్ధాంత సత్యాలు

గేయాలు కవితలు

రేడియో జాన్ గారి మహిమప్రవేశం

క్లుప్త ప్రసంగాలు


చందా వివరాలు

| | స్వదేశంలో | విదేశాలకు |
|---|---|---|
| 1 సంవత్సరం | రూ. 100 | $ 20 |
| జీవిత సభ్యత్వం | రూ. 1000 | $150 |
| పోషక సభ్యత్వం | రూ. 100 (ప్రతినెల) | $ 20 |

పత్రిక చందాకు మించి పరిచర్య అభివృద్ధి కోసం కానుకలు పంపుచున్న చందాదారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు, స్పందన పరిచర్య నిమిత్తం మీరు పంపే కానుకలు, చెక్కులు, డ్రాఫ్టులు, ఎం.ఓ.లు, స్పందన SPANDANA పేరు మీద ఈ క్రింది అడ్రస్‌కు పంపాలి.


## స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక

పోస్టు బాక్స్: 415, గార్లపాటివారి వీధి, దుర్గాగ్రహారం, విజయవాడ - 520 002

ఫోన్స్ : 0866 - 253 9547, 253 9549

E-mail: read_spandana@yahoo.com



Founder & Chief Editor : **Acharya R.R.K.Murthy**

Printed, Published and owned by **DEVASAHAYAM DANDALA**
Printed at **Spandana Offset Printers**, Arundal pet, VJA-2. Ph:2430148, For Spandana Graphics & Published from
# 30-3-13, Durga Agraharam, Vijayawada - 2.

# స్పందన - ప్రతి స్పందన



**మురిసిపోయాను..**

చాలాకాలం తర్వాత మన స్పందన పత్రికను చూచి, ఎంతో మురిసిపోయాను. పత్రిక చాలా బాగుంది. ప్రతినెలా నాకు పంపాలని కోరుతున్నాను.

***గంధం వేదవేశ్వరరావు***

*సోదరులు గంధం కవివర్యా, అమూల్యమైన మీ అభిప్రాయాలకు నిండువందనాలు. గతంలో వలె మీ రచనలు గేయాలు కవితలు పంపి పత్రికా సేవలో సహకరించాలని పత్రికాముఖంగా కోరుతున్నాము.* **-ఎడిటర్**

**అంటుకట్టబడాలని..**

నూతన సంవత్సర జనవరి నెల స్పందన కొత్తరంగులతో బాగుంది. పరమానందంగారి కొత్త పేరు రచన చాలాబాగుంది. భక్తుల జీవితంలోని ఆత్మీయ లక్షణాలు వ్రాశారు. ఇంకా నూతనమైన ఆధ్యాత్మిక ప్రసంగాలు, రచనలతో పత్రిక యింకా అభివృద్ధి చెంది తెలుగు ప్రజలను దేవునితో అంటుకట్టాలని మా ప్రార్థన

***వి. రాజా రమేష్, మున్‌దుర్***

**తోడ్పాటు...**

స్పందన మా ఆధ్యాత్మికతకు బహుగా తోడ్పడుచున్నది. ఈ నూతన సం॥ మీ స్పందన పరిచర్య బహుగా విస్తరించాలని అనేకులు స్పందించాలని నా ప్రార్థన

***ఆర్. లలిత కుమారినెల్లూరు***

**మేలు చేసే....**

మీరు ప్రచురించుచున్న స్పందన పత్రిక పొందుచున్నాము. అందు ఆధ్మాత్మిక వ్యాసములు మాకెంతో మేలు చేయుచున్నవి. దేవునికి స్తోత్రములు.

***ఐ. సుబ్బారావు, బిట్రగుంట.***

**బైబిలు తరువాత...**

మీరు పంపిన స్పందన పత్రిక అందినది పత్రికను చాలా ఆత్రముగా చదివినాను. మంచి ప్రసంగము, సాక్ష్యము, బైబిలు సిద్ధాంత సత్యములు నాకు చాలా ప్రయోజనకరముగా నున్నది. స్పందన గురించి చెప్పాలంటే తెలుగులో బైబిలు తరువాత నేను ప్రేమించి చదివే పత్రిక స్పందన. ఈ పత్రిక అనేకమంది ప్రజలకు ప్రయోజనపడాలని ప్రార్థిస్తున్నాను.

***ఎ. గాడ్విన్, సత్యవేద***

**ఆదరణ, ఆత్మీయం...**

స్పందన ప్రతి ఒక్క ప్రచురణ ఎంతో ఆదరణ, ఆత్మీయ బలంను నాకు కలిగిస్తుంది. ముఖ్యంగా దైవసేకులు ఆరార్కే గారికి, దేవసహాయంగారికి నాయొక్క వందనాలు నా ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించగలరు.

**స్పందన పరిచర్యలకోసం ఈ రోజు మీరు ప్రార్థించారా?**

**స్పందన పత్రిక ద్వారా మీరు పొందిన ఆశీర్వాదాలు మేలులు మాతో పంచుకోండి.**

**మీతో కలసి మేము ప్రభువును స్తుతిస్తాము. స్పందనను ఇతరులకు పరిచయం చేయండి.**

**మీరు పొందిన ఆశీర్వాదాలు వారు పొందేలా !**



## సంపాదకీయం

### "జీతం కాదు, కానుక"

*1 కొరింధి 12:31 లో పౌలు యిచ్చిన హెచ్చరిక. కృపావరాలలో శ్రేష్టమైన వాటిని ఆసక్తితో అపేక్షించండి. అభివృద్ధి కామన వర్ధిల్లాలి. వెనుక వున్నవి మరచి, ముందున్న వాటికోసం వేగిరపడుతూ, క్రీస్తు యేసునందు దేవుని వున్నతమైన పిలుపుకు కలిగే బహుమానం పొందాలని గురివద్దకే పరుగెత్తాలి.*

*దేవ శాస్త్రాన్ని అధ్యయనం చేయటంలో అభివృద్ధి కామన ప్రశంసనీయం. వాక్యంచేత, క్రియచేత, గుర్తుల బలంచేత, మహాత్కార్యాల బలంచేత, పరిశుద్ధాత్మ బలంచేత క్రీస్తు తన సేవకుని ద్వారా చేయించిన వాటిని గురించి ధైర్యంగా మాట్లాడగలము. క్రీస్తు సువార్తను అన్ని ప్రాంతాలలో పూర్ణంగా ప్రకటించాలి.*

*యేసుకు యిష్టులమై వుండాలనే తీవ్రమైన ఉత్కంఠ మన కుండాలి. విశ్వాసులు ప్రేమయందు మరి ఎక్కువగా అభివృద్ధి చెందాలి. దేవుడిని నమ్మాలి. ఆయన మాట తప్పనివాడని చెప్పి ఆయనమీద ఆధారపడాలి. ఆయనను అంగీకరించాలి.*

*యేసు నీ స్వకీయ రక్షకుడని నువ్వు ఆయన్ను అంగీకరించగానే ఆయన నిన్నూ అంగీకరిస్తాడు. దేవుడు నీకిచ్చే రక్షణ జీతం కాదు కానుక! దేవుని నీతి పశ్చాత్తాప్తులకు యివ్వబడే కానుక! క్రీస్తునందలి మన విశ్వాసమే నీతిగా ఎంచబడుతుంది. రక్షణకు స్వయం కృషి ఎందుకూ కొరగాదని గ్రహించాలి. దైవాశీస్సులు.*

**క్రీస్తునందు**

**మీ ఆరార్కే**

## మనలోమాట :

క్రీస్తునందు ప్రియ పాఠకులకు,

ప్రభువు వారి దివ్యనామమున శుభాకాంక్షలు. మరో మాసం మీతో ముచ్చటించే భాగ్యాన్ని ప్రభువను గ్రహించినందుకు దేవునికి స్తోత్రాలు.

ఆ మధ్యన ఓ తల్లితో నేను మాట్లాడుతున్నాను. తన భర్తకు కేన్సర్ అని డాక్టర్లు చెప్పారు. ఆయన సేవలో ఉంటాడు. ప్రత్యేకించి స్వస్థతా పరిచర్య. డాక్టరు గారి రిపోర్టువిన్న భర్తమాత్రం దానిని అంగీకరించలేదు, ప్రభువు తప్పక తనను బాగు చేస్తాడని గట్టిగా నమ్మాడు. ప్రార్థనలో ప్రభువు అలాంటి అభయాన్ని, వాగ్దానాలనుకూడా దయచేశాడు. అయితే స్త్రీలు ఎలావుంటారో మనకందరికీ బాగా తెలుసు. ఎంతో విశ్వాసమున్న దైవజనునికి అర్ధాంగి అయినా తనూ మనిషే అందునా ఆడమనిషి. ఎంతో కంగారు పడిపోయింది. బెంబేలు పడిపోయింది. గుండెలు బద్దలయ్యేలా ఏడ్చింది. దూరాన ఉన్న తన కొడుకుకు ఫోన్ చేసి ఏడుస్తూనే విషయం చెప్పింది. ఆ కుమారుడు కూడా మంచి విశ్వాసి, ఉద్యోగం చేసుకుంటూనే ఘనమైన సేవకూడా చేస్తుంటాడు. తన అమ్మ చెప్పిన అవిశ్వాసపు మాటలకు కొడుక్కు చాలా కోపమొచ్చింది. అమ్మ మీద చాలా కోప్పడ్డాడు. "అమ్మా, ఇంతకాలం నాన్నతో విశ్వాసపు సేవలో ఉండి ఇదా నీవు నేర్చుకున్నది?" విశ్వాసం మీద చిన్న లెక్చరిచ్చి ఫోన్ పెట్టేశాడు. అదే సమయంలో నేనా ఇంట్లో అతిథిగా ఉన్నాను. భోజన సమయంలో విషయాన్ని నాతో చెబుతూ "బాబూ, దేవసహాయం గారూ! నా కుమారుడు నాకేదైనా, ఆదరణ మాటలు చెప్పి నన్ను ధైర్యపరుస్తాడని ఫోన్ చేస్తే వాడు నా మీద ఎగిరిపడ్డాడు బాబూ" అంటూ కన్నీళ్ల పర్యంతమైంది.

ఈ సంఘటనను బట్టి ఒక్క విషయం నేనర్థం చేసుకుంటున్నాను. కారణాలు ఏమైనా కావచ్చు. వారి విశ్వాస స్థితిగతులు ఏమైనా కావచ్చు. ప్రతి మనిషి ఒక్క విషయాన్ని కోరుకుంటున్నాడు. తనను ఆదరించే వారు కావాలి. ఓదార్చే వారు కావాలి. తన బాగోగులు, కష్టసుఖాలు చెప్పుకోటానికి ఎవరైనా నమ్మదగిన మంచి వ్యక్తి ఉంటే బాగుండు అన్న ఆశ ప్రతి మనిషిలోనూ ఉన్నది. మానవులముగా మన ప్రేమకు కొన్ని హద్దులు ఎల్లలున్నాయి. యేసయ్య ప్రేమించినంతగా, ఓదార్చినంతగా ఏ మానవుడు, దైవజనుడయినా ప్రేమించలేక పోవచ్చు, ఓదార్చలేక పోవచ్చు. అయితే ఆ తండ్రి బిడ్డలముగా ఆ శ్రేష్టమయిన గుణాన్ని మనముకూడా కలిగి ఉండటానికి ప్రయత్నిద్దామా?

దేవుని వాక్యంలో ఒక్క సామెతల గ్రంథలోనే అనేక రకాల మాటలను గురించి ప్రస్తావించబడ్డాయి. జారస్త్రీ మాటలు (2.16) జ్ఞానాన్ని, బుద్ధిని సంపాదించే మాటలు (4.5) చిక్కుపెట్టే మాటలు (6.2) నీతిగల మాటలు (8.8) దోషముండే విస్తారమైన మాటలు (10.19) భక్తిహీనుల మాటలు (12.6) మృదువైన మాట (15.1) నొప్పించుమాట (15.2) దయగల మాట (15.26) ఇంపైన మాటలు (16.24) మితముగా మాటలు (17.26) లోతునీటివంటి మాటలు (18.4) కొండెగాని మాటలు (18.8) నిరర్ధకమైన మాటలు (19.7) తెలివిని పుట్టించు మాటలు (19.27)

*(మిగతా తరువాత పేజీలో)*



## పాఠకుల సమాలోచన

జనవరి నెల పాఠకుల సమాలోచన ప్రశ్న - **యెఫ్తా తన కుమార్తెను బలి అర్పించాడా?**

**బహుమతి పొందిన జవాబు**

యెహో 11. 38 లో తన కన్యాత్వాన్ని గురించి ప్రలాపించినట్టు చదువుతాము. ఒక వేళ తనను నరబలి అర్పించే పనియితే ప్రాణమే పోతుంది అలాంటప్పుడు కన్యత్వాన్ని గురించి ఎందుకు ప్రలాపిస్తుంది? కనుక తనజీవితాంతం వివాహంలాంటివి లేకుండా దేవుని సేవలో ఉండిపోయి ఉండొచ్చు గాని నరబలిని దేవుడు ఒప్పుకోడని నా వ్యక్తిగత అభిప్రాయం. **ప్రదీప్ కుమార్, విజయవాడ.**

**"తన కుమార్తెను యెహోవాకు ప్రతిష్టించాడు. నరబలి ఇవ్వలేదు" అన్న అభిప్రాయాన్ని వెల్లడించినవారు.**

- వి. జడ్సన్, అమీనాపురం, యం.పి. కృపానందం, గుంటూరు, - బ్రదర్ డి.పి. జోసఫ్, ఆర్.టి.పి.డి, - శ్రీమతి వై. విజయలక్ష్మి, నరసన్నపేట, - సోదరి గ్రేస్ లియాండర్, యంబి నగర్, - సోదరి డి. రాజమ్మ, బైరెడ్డిపల్లి - శ్రీమతి ఎ.యస్. ప్రభావతి, గుంతకల్, - కె. ప్రేమరూతు, గుంటూరు, - వి.యన్.సి. జెమీనా, ఒంగోలు

యెహోవా ఆత్మతో యెఫ్తా మ్రొక్కుబడి చేశాడు. ప్రతిష్ఠితము లేదా దహనబలి. మ్రొక్కుకొనిన తరువాత మాట తప్పకుండా నోటవచ్చినది నెరవేర్చాలి. ప్రసంగి 5:2-5. యెఫ్తా కుమార్తె కన్య అనగా పవిత్రురాలు. దహనబలికి అర్హురాలు

**-జెస్సీ ప్రకాశరావు, విశాఖ**

11.39 మ్రొక్కుబడి చొప్పున ఆమెకు చేసెను అని వాక్యము చెబుతున్నది గనుక మరివేరుగా ఆలోచింప నవసరము లేదు.

**- కె. కిరణ్మయి, ప్రొద్దుటూరు**

ఫిబ్రవరి నెల పాఠకుల సమాలోచన ప్రశ్న - **కయీనుకు భార్య ఎక్కడ నుండి వచ్చింది ?**

**గమనికలు :**

జవాబులు 5 లైనులు మించరాదు. వాక్యాన్ని ఆధారం చేసుకుని మీ ఆలోచన ఉంటే ఇంకా మంచిది. 20 తేది లోపు మాకు అందేట్టు పంపాలి. మంచి జవాబులు, అలాగే బహుమతి పొందిన జవాబు స్పందనలో ప్రచురిస్తాము. ఆధ్యాత్మికంగా ఉపయోగపడే మంచి బహుమతి పంపిస్తాము.

**- ఎడిటర్**

*(ముందు పేజీ తరువాయి)*

విశ్వాసఘాతకుల మాటలు (22.12) తెలివిగల మాటలు (23.12) కొండెగాని మాటలు (26.22)

మన మాటలు ఏ విధంగా ఉన్నాయి పరీక్షించుకుందామా? కొందరు బోధకులున్నారు. వేరేవారినో సంఘసభ్యులనో తిట్టాలనుకుంటే కొన్ని వాక్యాలు ద్వారా తిట్టుతారు. చాలా ఘోరం.


ఈ రోజున దేవుని బిడ్డలకు, దేవుని సేవకులకు కావాల్సింది, మనుషులను ఆదరించే మాటలు. మన మాటలు కొందరి గాయాలను మాన్పాలి, నీ మాటల ద్వారా వారు ఆదరించబడాలి. నీ మాటలు కుటుంబాలను కట్టాలి.

మానవ ప్రయత్నాలద్వారా, జ్ఞానం ద్వారా మనకిదిరాదు కాని పరిశుద్ధాత్ముడే అలాంటి ఆదరణ, ఓదార్పు కలిగించే మాటలు మన నోటనుంచాలి. అందుకోసం పరిశుద్ధాత్మ అభిషేకాన్ని మన మాటలమీద, జీవితాల మీద, పరిచర్యల మీద, కుటుంబాల మీద కోరుకుందాము. దైవాశీస్సులు.

క్రీస్తునందు మీ సోదరుడు **దేవ**

ఈ మాసపు ప్రసంగం

# పవిత్రీకరణ



ఆచార్య ఆరాధ్య మూర్తి

**పరిశుద్ధాత్మ మనుష్యులను పవిత్రీకరిస్తాడు. వ్యక్తిత్వాలను మారుస్తాడు. మనిషికి మార్పు ఎంతో అవసరం. మనిషి అంటేనే మారేవాడు అని అర్థం దేవుడు తన ఆత్మద్వారా మనుష్యులను మారుస్తాడు. చరిత్రలో ఎందరినో అలా మార్చాడు. యాకోబును ఇశ్రాయేలుగా మార్చాడు. దేవుడు మారిస్తే, సీమోను పేతురు అయ్యాడు. సౌలేమో పౌలుగా మారాడు.**

## వ్యక్తిత్వం

పుట్టుకతో మనిషికి కొన్ని సహజాతాలు వస్తాయి. యివి తల్లిదండ్రుల నుంచి, పూర్వీకుల నుండి సంక్రమించినవి. మనిషి వ్యక్తిత్వం ఎలా ఏర్పడుతుందో తెలుసా? జీవితంలో ఎదురయ్యే పరిస్థితులకు మన సహజతాలు ఎలా బదులు చెప్తాయో, దాన్ని బట్టే మన వ్యక్తిత్వం రూపురేఖలు సంతరించు కుంటుంది.

సహజాతం వల్ల కొన్ని అలవాట్లు ఏర్పడతాయి. యిది ఒక పట్టాన మనిషిని వదలదు. అయితే మార్పు అసాధ్యమేమీకాదు. నేర్చుకున్నది మర్చిపోవచ్చు. క్రొత్తనేర్పు నుంచి సరికొత్త మార్పు వస్తుంది. దేవుని వాక్యం మనష్యులకు కనువిప్పు కలిగించి నిన్నటి తీర్మాణాలు ఈ రోజున అవివేకమైనవని ఒప్పిస్తుంది. పరిశుద్ధాత్మ ఈ ఒప్పుదలను అమలుపరుస్తాడు. తద్వారా వ్యక్తిత్వం మారుతుంది. దేవుని వాక్యమూ, పరిశుద్ధాత్మా కలిసి మనుష్యుల మనస్తత్వాన్ని మార్చటం జరుగుతుంది. తీర్మానాలు సరిచేసుకుని ప్రవర్తనలో పరివర్తన రావడానికి వాక్యం కావాలి. పరిశుద్ధాత్మ చేసే పవిత్రీకరణ కూడా కావాలి.

మార్పు మనిషికి తప్పనిసరి. పరిశుద్ధాత్మ మనుష్యులను మార్చే ఆత్మ. దేవుని ప్రజల వ్యక్తిత్వాలలో దినదినమూ కలిగే మార్పు పరిశుద్ధాత్మ క్రియే! వ్యక్తిత్వం మంచికి మారుతున్నదంటే పరిశుద్ధాత్మ చేసిన పనే! కృపలో, యేసు క్రీస్తును గూర్చిన జ్ఞానంలో పెరగటమంటే ఇది పరిశుద్ధాత్మ తెస్తున్న మార్పే.

మార్పులేని మనిషి మొండి మనిషి. మానవుడి జీవితం మంచికి మారితేనే అందం. మార్పులో పరిపక్వత వుంది. మనిషి ఉద్దేశ్యాలూ, క్రియాచరణం, పరిశుద్ధాత్మ చేత దివ్య పరిణితి చెందుతాయి. సాంప్రదాయం మార్పును నిరోధిస్తుంది. మనిషి బతుకు



పాతదానికి అలవాటు పడిపోయి, మార్పు అంటే భయపడుతుంది. యేసు ప్రభువు కోసం పరిశుద్ధాత్మ మనలో తెచ్చే మార్పు సహజాత్మకం. ఈ మార్పు గొప్ప ఆనంద అనుభూతి. విశ్వాసికి ఉల్లాస కారణం. దేవుని క్రొత్తదనంలోకి అడుగుపెట్టడం విశ్వాసికి అమితానందం.

## భవిష్యత్తు

క్రీస్తునందు భవిష్యత్తు నవనూతనం. దేవునికి భవిష్యత్ అంతా అవగతమే! మనకైతే భవిష్యత్తు తెలియని స్థలం, కాలం. మనం భవిష్యత్తులోకి ప్రయాణమై వెడుతున్నాము. ఇదొక యాత్ర. విశ్వాస ప్రయాణం. మన విశ్వాసానికి కర్త, దానిని కొనసాగించేవాడు యేసే! ఈ బాట ఆయన నడిచిందే! ఈ సిలువ బాటలోనే మనలను నడిపిస్తున్నాడు. దుఃఖభాజనమైన మానవ జీవితమంతా తాను జీవించి మరణాన్ని గెలిచిన మృత్యుంజయుడు యేసు.

దేవుని చేతిలో నీ భవిష్యత్తు సురక్షితం. మరచిపోవద్దు. మనం యిహలోక దిమ్మరులం. పరలోక పౌరులం. నిలవరమైన పట్టణం మనకిక్కడ లేదు. లోక స్నేహజీవితం పునాది లేనిది. విశ్వాసుల తండ్రి అబ్రహాము ఈ లోక ప్రవాసి, ప్రయాణికుడు, యాత్రికుడు గుడారాలలో నివసించాడు.

## మానవ సంబంధాలు

ఈ లోకంలో మానవ సంబంధాలు కూడా అశాశ్వతమైనవి. ఆధ్యాత్మిక విలువలు లేనివి. మత్తయి 19:29 లో ప్రభువు స్వయంగా చెప్పిన మాట. నా కోసం యిండ్లను గాని, భూములను గాని విడిచిపెడితే అంతకు నూరంతల ఫలం ఉంటుంది. శాశ్వత జీవానికి వారసులవుతారు.

ఈ లోకం మన యిల్లు కాదు. యాత్రా మధ్యంలో వున్నాము. పరలోకానికి త్వరగా వెళ్లిపోతాము. పరిశుద్ధాత్మ మనలో కొనసా గిస్తున్న పవిత్రీకరణ ఉద్యమానికి అడ్డుతగల కూడదు. లోకం అంటే మమత పరిశుద్ధాత్మకు వ్యతిరేకం. మార్పులు నిరోధించటం ఆత్మకు వ్యతిరేక చర్య. గతాన్ని అంటి పెట్టుకుని మార్పును కాదని చెప్పి ఎదురుతన్నే వారు పాపం చేస్తున్నారు. ఆత్మను దుఃఖపరచ కూడదు. పరిశుద్ధీకరణలో పరిశుద్ధ జీవిత ప్రగతి యిమిడివుంది. రోజు రోజూ క్రీస్తు రూపా నికి మార్పు చెందాలి. ఆయన సంపూర్ణతకు సమానంగా మార్పు చెందుతూ ముఖాముఖిగా ఆయనను చూచినప్పుడు సంపూర్ణసిద్ధి పొందు తాము.

## ఆత్మలో మార్పు

క్రీస్తునందు మనం సంపూర్ణులమే. ఇది ఆదర్శం. కాని అనుభవంలో వెలితి కని పిస్తుంది. అందుకే ఆత్మ మనలను ఆయన వలే మార్పు చెందించాలి. దేవుని వాక్యం లోని సత్యాలు మన దైనందిన జీవితంలో భాగమై పోవాలి. పాత చెత్తా, చెదారం, సాంప్రదాయక బలహీనతలు, సహజాతం వలన వచ్చిన అలవాట్లు, వీటినన్నిటిని త్రోసిరాజని, పరిణామశీలమైన మార్పు చెందుతూ పోవాలి. దేవునికి విధేయులై ముందంజ వేయాలి. దైవాశీస్సులు.

# నడచుట, నడిపించబడుట....



డా. దేవసహాయం దండల

విశ్వాసులముగా యేసుక్రీస్తు ప్రభువునందు ఆత్మద్వారా మనము కలిగియున్న మూడు రకములైన జీవితాలను గూర్చి పౌలు ఈ విధంగా వివరిస్తున్నారు. ఆత్మానుసారముగా నడుచుకొనుట, ఆత్మచేత నడిపించబడుట, ఆత్మననుసరించి జీవించుట ఈ అనుభవాలను గలతీ 5:16,18,25 వచనాలలో గమనిస్తాం. మన జీవితాలు విజయవంతంగా, ఫలవంతంగా ఎలా వుండాలో ఈ పదాలు మనకు తెలియజేస్తాయి.

### ఆత్మానుసారముగా నడచుకొనుట!

ప్రతి విషయములోను ఆయన అధికారమునకు ఇష్టపూర్వకంగా లోబడటమే ఆత్మానుసారంగా నడచుకొనుట. కీర్తన 37:23. "ఒకని నడత యెహోవా చేతనే స్థిరపరచబడును. వాని ప్రవర్తన చూచి ఆయన ఆనందించును." ఏదైనా ఒక పనికి మనం సిద్ధపడక ముందు అది దేవుని చిత్తమో కాదో నిశ్చయపరచుకోవాలి. మన జీవితంలో ప్రతి విషయంలో యేసుక్రీస్తు ప్రభువు అధికారమును అంగీకరించాలి. మన కొరకైన దేవుని ప్రణాళికను కొనుగొని చేయబోయే పనిని స్థిరపరచుకోవాలి. రాత్రింబగళ్ళు దేవుని సన్నిధి యొక్క స్పర్శ కలిగియున్నప్పుడే మనం ఆత్మానుసారంగా నడచుకొనే వారమవుతాము.

ఇలాంటి జీవితాన్ని ఎలా జీవించాలో పౌలు రోమా 8 వ అధ్యాయంలో వివరిస్తున్నారు. మనము తీర్పునుండి, శిక్షావిధినుండి తప్పించబడ్డాము. కాబట్టి శరీరము ననుసరించక ఆత్మననుసరించి నడచుకొనుచు క్రీస్తు యేసునందున్న మనకు "ఇప్పుడు ఏ శిక్షావిధియు లేదు" మనందరి పాపములకై ఆయన మరణించినందుకు వందనాలు చెల్లిస్తాము. అయితే క్రీస్తులో నిలిచి యుండి ఆత్మానుసారంగా నడిస్తేనే మనం శిక్షావిధి నుండి సంపూర్ణంగా తప్పించబడగలం.

### 1. యోగ్యమైన నివాసం!

"ఎవడైనను క్రీస్తు ఆత్మ లేనివాడైతే వాడాయన వాడు కాదు" (9వ) క్రీస్తు ఆత్మ మనలో నివశించకపోతే మనకు క్రైస్తవులని పిలువబడే హక్కులేదు. నిజమైన క్రైస్తవులను గురించి బైబిలు ఇదే చెబుతోంది. యేసుక్రీస్తు యొక్క ఆత్మ, జీవము ఏ వ్యక్తిలో వుంటుందో ఆ వ్యక్తే క్రైస్తవుడు. అయితే మనలో క్రీస్తు నివసిస్తున్నాడని మనం ఎలా చెప్పగలం? "దేవుని ఆత్మ మనలో నివసించి యున్న ఎడల మీరు ఆత్మస్వభావము గలవారే గాని శరీర స్వభావము గలవారు కారు" పరిశుద్ధాత్మ మనలో ప్రవేశించి యేసు ప్రభువు మనలో నివశించుటకు సరైన స్థలంగా మనలను సిద్ధపరుస్తాడు. అటువంటి స్థితిలోకి రావటానికి సాత్వికము, దయాళుత్వము, ప్రేమ, దీర్ఘ శాంతము, విశ్వాసము మొదలైన సద్గుణములను మనలోనికి తీసికొనివచ్చుట పరిశుద్ధాత్ముడి పని, పరిచర్య. ఈ సద్గుణాలు



లేకపోతే యేసుక్రీస్తు యొక్క జీవము మనలో సంపూర్ణంగా కనిపించదు. పూర్వము రాజుల కోసం రాజమందిరాలు నిర్మించేటప్పుడు విలువైన కలప, ఆధునాతనమైన వస్తుసామగ్రి సమకూర్చేవారు. రాజులరాజు, ప్రభువుల ప్రభువు నివసించుటకు తగినస్థలముగా మన దేహము ఉండాలి. మనము పరిశుద్ధాత్మ ద్వారా నింపబడ్డామనే దానికి గుర్తు ఈ సద్గుణములే. మన స్వప్రయత్నము ద్వారా ఈ మంచి లక్షణాలన్నీ మనలోనికి రావుగానీ ప్రభువైన యేసుక్రీస్తు యొక్క జీవము ద్వారానే ఇది సాధ్యము.

### 2. శోధనలో - ఆపదలో దేవునిశక్తి!

రోమా 8:11. ఏ జీవము ద్వారా యేసుప్రభువు మృతులలో నుండి తిరిగి లేచి ఎంతో ఉన్నతముగా హెచ్చరింపబడెనో ఆ జీవమే మనలోనికి కూడా వచ్చిందని ఈ వచనంలో వ్రాయబడింది. ఆ జీవము ద్వారానే అమర్త్యమైన శరీరములు మనకు అనుగ్రహించ బడతాయి. ఈ శరీరముతో మనము జీవించినంతకాలము. ప్రతి ఒక్కరికి ఎదురయ్యే పరీక్షలు, పరిశోధనలు సర్వ సాధారణముగా మనకే సంభవిస్తాయి. ఇప్పుడు వాటిమీద జయము పొందుటకు పరిశుద్ధాత్మచేత ఆ శక్తిని, జీవాన్ని పొందుకోవచ్చును. యేసుక్రీస్తు మృతులలో నుండి లేపబడెనని మనము నమ్మిన యెడల ఆయనను లేపిన శక్తి మనలను కూడా లేపుతుందని విశ్వసించాలి. స్వచిత్తము, శక్తి సామర్ధ్యాలు, జ్ఞానము ద్వారా కాదుగాని దేవుని శక్తి ద్వారానే శోధనలను జయించవచ్చును.

### 3. సంపూర్ణతలోనికి నడిపిస్తుంది!

పరిశుద్ధాత్మ యొక్క మరోగొప్ప పనేమంటే మనలను ఖాళీ చేసి ప్రభువైన యేసుక్రీస్తు యొక్క సంపూర్ణతలోనికి నడిపించుట. "దేవుని ఆత్మచేత ఎందరు నడిపించబడతారో వారందరు దేవుని కుమారులై యుందురు" రోమా 8:14 "మనమందరము విశ్వాస విషయములో.... క్రీస్తుకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత గలవారమగువరకు.... ఎఫెసి 4:11,12. క్రీస్తుకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారము కావలెననేది దేవుని చిత్తము కానీ అనేకమంది విశ్వాసులు ఇంకాపసిపిల్లలుగానే వుండిపోతున్నారు. సంపూర్ణత లోనికి రావాలంటే ప్రతివిషయంలో పరిశుద్ధాత్మచేత నడిపించబడి, ఆయన అధికారమునకు లోబడాలి. దేవుని చిత్త ప్రకారము చేయాలి. యేసుప్రభువు తన తండ్రి చిత్తమును నెరవేర్చుటకే జీవితాన్ని వెచ్చించాడు. దేవుని చిత్తాన్ని తెలుసుకొని దాని ప్రకారం చేయుట. విశ్వాసి ఆధిక్యత. "నీ చిత్తమే సిద్ధించును గాక" అని అనేకులు ప్రార్థిస్తూ వుంటారు. అది మాత్రమే చాలదు. "సంపూర్ణమై దేవుని చిత్తమేదో తెలిసికోవాలని" వాక్యం చెబుతోంది. రోమా 12:2. "మీరు అవివేకులు కాక ప్రభువు యొక్క చిత్తమేమిటో గ్రహించుకొనుడి" ఎఫెసి 5:17. కనుక మన ప్రతిపనిలో, అవసరతలో దేవుని చిత్తాన్ని ఆయన సన్నిధిలో కనిపెట్టి ప్రార్థించి తెలుసుకోవాలి. దేవునిచిత్తాన్ని ఎలా తెలుసుకోవాలో పరిశుద్ధాత్ముడు మనకు నేర్పిస్తాడు. అయితే కొద్దిమంది విశ్వాసులు మాత్రమే ఈ ఆధిక్యతలో ఉండ గలుగుతున్నారు. వారిలో మనముండుటకు ప్రభువు కృప చూపును గాక!

### 4. భయాన్ని పారద్రోలి ధైర్యమిచ్చును!

పరిశుద్ధాత్మ మరోపని దత్తపుత్రాత్మను పొంది ఆయన సన్నిధిలో మొర్రపెట్టుటకు కావలసిన ధైర్యాన్నివ్వడం. రోమా 8:15. మనంతట మనము అట్టి ధైర్యాన్ని పొందలేము.

"యేసు రక్తమువలన పరిశుద్ధ స్థలమందు ప్రవేశించుటకు మనకు ధైర్యము కలిగి యున్నది." హెబ్రీ 4:16. ఆయన ప్రశస్త రక్త ప్రభావాన్నిబట్టి అతి పరిశుద్ధ స్థలములో ప్రవేశించుటకు మనకు ధైర్యము కలిగి యున్నది. ఆయన రక్తప్రభావాన్ని ఎరుగుటకు పరిశుద్ధాత్మ సహాయం చేయును. తద్వారా మనకొచ్చే సమస్య, వ్యాధి, బాధల్లో ఎంతో ధైర్యముగా ఆయన సన్నిధిలో మొర్ర పెట్టలము.

### 5. దేవుని పిల్లలనే వారసత్వము !

యేసుప్రభువులో మన కెటువంటి మహిమా యుక్తమైన పరలోకపు స్వాస్థమున్నదో పరిశుద్ధాత్మ తెలియజేస్తాడు. "మనము దేవుని పిల్లలమని ఆత్మతానే మన ఆత్మతోకూడా సాక్ష్యమిచ్చు చున్నాడు. మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము." (రోమా 8:16,17) రక్షింపబడటం అంటే పాపాలు క్షమించబడటం మాత్రమే కాదుగానీ మనము దేవుని వారసుల మని దేవుని వాక్యము చెబుతోంది.

ఒక ఐశ్వర్యవంతులైన కుటుంబంలో బిడ్డ పుట్టగానే ఆ తండ్రి యొక్క ఆస్తి అంతటిలో ఆ బిడ్డ భాగస్తుడవుతాడు. ఆ బిడ్డ ఎదిగిన తర్వాత ఆ ఆస్తిని అనుభవిస్తాడు. దేవుడు మనకొరకు పరలోకంలో గొప్పదైన, మహిమాయుక్తమైన స్వాస్థ్యాన్ని సిద్ధపరిచాడు. 1 పేతురు 1:2. యేసుక్రీస్తునందున్న స్వాస్థ్యము మనము సంపూర్ణ ముగా అనుభవించుటకు గాను ఆయన శ్రమలలో కూడా మనము పాలిభాగస్థుల మగుటకు ఇష్టపడాలి. ఆ పరలోక స్వాస్థ్యమును పొందుటకు యోగ్యుల మగునట్లు ప్రస్తుత కాలములో శ్రమలను సంతోషముతో అను భవించుటకు పరిశుద్ధాత్మ మనకు సహాయపడును.

### 6. ప్రార్థన భారాన్ని కలిగించును!

(రోమా 8:26) ఎక్కువ సేపు ప్రార్థించటం అనేకమంది విశ్వాసులకు చాలా కష్టమనిపిస్తుంది. వారికి ప్రార్థన అలసటగా అనిపిస్తుంది. అయితే వాక్యానుసారంగా చూస్తే ఎక్కువసేపు ఆయన సన్నిధిలో గడుపుట ద్వారా మనము బలముపొందగలము. దేవుని చిత్తప్రకారం ప్రార్థన జీవితం కలిగియున్నప్పుడే మనము శత్రువును ఎదిరించగలము. ఆ విధమైన ప్రార్థనా జీవితం ఎంతో ఫలవంతంగా, ఆనందంగా ఉండడం మనం గమనిస్తాము. లేకపోతే నీ ప్రార్థన అంతా మాటల మూటగానే మిగిలిపోతుంది. దృష్టిగలవారమవుతాము. మన ప్రార్థన ద్వారా అనేకులు దీవించబడతారు.

### 7. విజ్ఞాపన ప్రార్థన !

ప్రార్థనలో విజ్ఞాపన చేయుటకు పరిశుద్ధాత్ముడు మనకు సహాయపడును. సొదొమ గొమొఱ్ఱాలను దేవుడు నాశనము చేయకముందు వారి కొరకు అబ్రాహాము చేసిన ప్రార్థన విజ్ఞాపన ప్రార్థన. (ఆది. 10:23-38). అపాయము, కష్టమూ వున్న వారి విడుదల కొరకు, వారి విజయము కొరకు మనము విజ్ఞాపన చేయవచ్చును. శిష్యుల కొరకు ప్రభువు వేడుకొన్నట్లు చూడగలం. యేసుక్రీస్తువలె మనము కూడా సహవిశ్వాసుల కొరకు, దేవుని సేవకుల కొరకు, శోధనలో, ఆపదలో వున్న వారి కొరకు విజ్ఞాపన చేయాలి. అలా చేయటం మనకు గొప్ప ఆధిక్యత. యేసుక్రీస్తు విజ్ఞాపన ప్రార్థన ద్వారానే మనం క్షమించబడ్డాము.

ఆత్మానుసారంగా నడుచుకొనుట ద్వారా పరిశుద్ధాత్మ అనుగ్రహించే 7 ఆధిక్యతలను మనం. మనం జీవితాలకు అన్వయించు కున్నప్పుడే మనం మన ప్రభువు రెండవ రాకడకు సిద్ధపడి వుండగలము.



# క్షమాపణ

ఒకుల్ భయంతో వణకిపోయాడు. అతని ఇంటికి దగ్గరగా ఉన్న అడవిలో అగ్నిరగులుకొంది. అతని తండ్రి పనిచేస్తున్న కలపకోసే మిల్లు దానివల్ల దెబ్బతింది. ఆమిల్లు రావుగారు ఆ అగ్ని అంటుకోవడానికి బాధ్యులైనవాళ్ళని పట్టి ఇస్తే బహుమానం ప్రకటించారు. "తప్పునాదే" అనుకొన్నాడు ఒకుల్. "జొన్నకండె కాల్చుకోవడానికి నేను మంట పెట్టకుండా ఉండవలసింది. అదృష్టవశాత్తు ఇది ఎవ్వరికీ తెలియదు.. చివరికి అమ్మకు కూడ" అనుకొన్నాడు మనసులో, అయితే ఈప్రమాదం వల్ల తన తండ్రికి కొంత కాలం పని ఉండదు. ఆ కారణంగా తన కంటి ఆపరేషను వాయిదా పడుతుంది. తాను చేసిన చిన్న తప్పువల్ల ఎన్ని నష్టాలు ?!

ఐతే ఒకుల్ అనుకొన్నట్టు జరగలేదు. ఒక దినం రావుగారు ఇంటికి వచ్చారు."ఈ మంట పెట్టిన వాడ్ని పట్టుకొన్నట్టే ! అడవిలో ఒక ముష్టివాడు దొరకాడు. వాడైతే ఏ పాపం ఎరగనంటున్నాడు. కాని అతన్ని జైల్లో పెట్టారు. అతడు ఒప్పుకోక పోయినా అతడే ఈ పని చేశాడనడానికి గట్టి సాక్ష్యం ఉంది" అని ఆయన చెప్పారు. ఈ మాటలు విన్న ఒకుల్ నిర్ఘాంత పోయాడు. అమాయకుడైన ఆ బిచ్చగాడు జైలుకి వెళ్ళడానికి వీల్లేదు.

భయంగా మెల్లగా అసలు సంగతి రావుగారికీ, అతని తల్లితండ్రులకీ చెప్పాడు. "నేను మంటలను పూర్తిగా ఆర్పేశాననుకొన్నాను. కాని అది తిరిగి రాజుకొని ఉంటుంది." అన్నాడు. వాళ్ళేమంటా రోనని భయంతో ఎదురుచూశాడు. రావు గారు నోరావలించి చూస్తున్నారు. 'వణుకుతున్న కంఠంతో' అయ్యా! నన్ను జైలుకు పంపుతారా ?" అని అడిగాడు ఒకుల్.

"లేదు"... అన్నారు రావుగారు.

"దానికి బదులు కంటికి ఆపరేషన్ కోసం నిన్ను ఆసుపత్రికి పంపుతాను. నీకు బహుమతి అదే !" - అన్నారాయన, ఒకుల్ అతని తల్లిదండ్రులు ఆ మాటలు నమ్మలేకపోయారు. "నష్టం జరిగింది నాకు. దాని క్షమించే అధికారం నాకే ఉంది. - అన్నారు రావు గారు" తన తప్పుచేసిన వాడ్ని క్షమించడమే గాక బహుమానం కూడా యివ్వటం చరిత్రలో ఇదే ప్రప్రథమం అనుకుంటాను." అన్నాడు ఒకుల్



ఆనందంగా.

రావుగారు తల అడ్డంగా తిప్పారు.” ఇది మొదటిసారి కాదు. యేసుమనందరి కోసం చేసింది యిదే ! ఆయనకు వ్యతిరేకంగా మనం పాపం చేశాము. దానికి ప్రతి ఫలం చెల్లించాలని దేవుడు కోరడానికి ఆయనకు అధికారం వుంది. అయితే దేవుడు కృపచూపించాడు. ఆ వెలను యేసు చెల్లించాడు. మనం క్షమాపణ పొందేలా కల్వరి సిలువపై తన ప్రాణాన్నిచ్చాడు. మన పాపం ఒప్పుకుంటే ఆయన మనల్ని క్షమించి నిత్యజీవం అనే బహుమానాన్ని ఇస్తాడు.

***మన అతిక్రమక్రియలను బట్టి అతడు గాయం పర్చబడ్డాడు. యెష 53:5 అతిక్రమములను ..... ఒప్పుకొని విడిచిపెట్టువాడుకనికరం పొందు తాడు. సామె 28:13. ఆయన నమ్మదగిన వాడు । యెహా 1.9***

బాలలూ మరి మీ సంగతి ఏమిటి ? మీకా క్షమాపణ దొరికిందా ? నీ పాపాలు క్షమించబడ్డాయా ? నీవు దేవుని వద్దకు వెళ్ళి నీ పాపం ఒప్పుకొని క్షమాపణకోరావా ? అలా చేయడానికి ప్రభువు నీకు సహాయం చేయును గాక.

అలా నీవు చేసి ఉంటే నీవు అడిగిన వెంటనే యేసయ్య తన పవిత్ర రక్తంతో నిన్ను శుద్ధిచేశాడు. నీ హృదయం ఎంతో శుద్ధిగా, పవిత్రంగా ఉంది. దేవునికి వందనాలు.

ఇంత వరకు నీవు ప్రభువును క్షమాపణ అడగక పోతే నీవు ఇప్పుడే ఆపని చేయవచ్చు. ఈనాడే ఆయన దగ్గరకు వెళ్ళు. యేసుక్షమిస్తాడు. ఈ క్రింది వాక్యం కంఠతా చెయ్యి.

**“మన పాపములను బట్టి మనకు ప్రతికారము చేయలేదు. మన దోషములను బట్టి మనకు ప్రతిఫలమియ్య లేదు. కీర్తన 103:10**


ప్రభువు నీకు సహాయం చేయును గాక. ఆమెన్

*(కీస్ ఫర్ కిడ్స్, ఐబియల్ వారి సౌజన్యంతో)*


**చిన్న పిల్లల ఆత్మల క్షేమం కోసం**

**బాల స్పందన**

**బాలల పత్రిక**




ఈ రోజున పిల్లలను విశ్వాసంలో పెంచటం ఎంత కష్టమో మనందరికీ బాగా తెలుసు. చిన్న పిల్లల ఆధ్యాత్మికంగా సాయపడాలనే ఆశ, భారంతో ప్రచురించబడుతున్న **‘బాల స్పందన’** బాలల పత్రిక కోసం పాఠకులందరూ ప్రార్థించాలని మనవి. మీరు స్పందన చందాదారులయితే మీకో శాంపిల్ కాపీ కావాలంటే ఓ పోస్టుకార్డు రాయండి. మీకు వెంటనే పంపిస్తాము. మీకు నచ్చితే సంవత్సర చందా చెల్లించి పత్రికను క్రమంగా తెప్పించుకోవచ్చు. ప్రతి సంఘమూ మీ సండేస్కూలు పరిచర్యల కోసం ఓ ప్రతిని తెప్పించుకోవటం మరువకండి.

**ఎడిటర్**
**బాల స్పందన**
**పోస్టు బాక్సు 415**
**విజయవాడ 520002**




యెడతెగక ప్రార్థన చేయుడి. *1 థెస్స 5:16*

# ప్రార్థన వేదిక

1. **కమల నెహ్రూ – పిఠాపురం**
   మాబాబు చదువు కొరకు మా పాప కొరకు
2. **జి. జయన్న – తాడిపత్రి**
   మా మనవడికి కిడ్నిసమస్య కొరకు
3. **పాటిబండ్ల రాధారాణి – పిడుగురాళ్ళ**
   భర్త మారుమనస్సు కోసం
4. **పి.వి. దేవకరుణమ్మ – చీరాల**
   మా భార్యభర్తలిరువురి ఆరోగ్యాల కోసం
5. **కృపానందం – ప్రకాశం జిల్లా**
   రాజారెడ్డి నడుమునొప్పి స్వస్థత కొరకు
6. **శ్రీమతి ఆల్బర్ట్ రత్న స్వామి – గుత్తి**
   నా భర్త ఆరోగ్యం కోసం
7. **మంజువాణి – కర్నూలుజిల్లా**
   నా చర్మవ్యాధి స్వస్థత కొరకు
8. **యం. చంద్రమోహన్ – హైదరాబాద్**
   నాకుమారునికి మాటలు వచ్చునట్లు
9. **కె. కరుణమ్మ – ఈనవెల్లి**
   కుమారుని మారుమనస్సు కొరకు
10. **సి.హెచ్. విజయకుమార్ – వైజాగ్**
    అమ్మాయి సుధాస్రవంతి వివాహం కొరకు
11. **పి.వి. కోటేశ్వరమ్మ – గుంటూరు**
    కుమారుని చెడు అలవాట్లు విముక్తి కోసం
12. **సి.హెచ్. రాజు – రాజమండ్రి**
    నవీన్ భవిష్యత్ కొరకు
13. **జి. దొరస్వామి – కడప**
    నాకు పక్షవాతం నా ఆరోగ్యం కొరకు
14. **కల్లూరి సురేంద్రకుమార్ – ప॥గో॥**
    కుటుంబసమస్యలు, సంఘ సమస్యల కొరకు
15. **ఎ. బాబు – అనంత్‌పూర్**
    జాన్‌వర్దన్ ఆరోగ్యము కొరకు
16. **డి.యన్.జె.ఎఫ్. ప్రసాద్ – చిత్తూరు**
    మా పిల్లల చదువుల కొరకు ప్రార్థించగలరు
17. **యన్. లీలా భాస్కర్ – యలమంచిలి**
    మా కుటుంబము కొరకు ప్రార్థించగలరు.
18. **టి. లూకా – నర్మీపట్నం**
    చర్చి అభివృద్ధి కొరకు ప్రార్థించగలరు.
19. **మరియమ్మశేషాద్రి – కర్నూలు**
    నా భర్త ఆరోగ్యం కొరకు ప్రార్థించగలరు.
20. **పి. సుబ్బరామయ్య – నెల్లూరుజిల్లా**
    ప్రసునా వివాహం కోసం
21. **యన్. సువర్ణ – కర్నూలు**
    మా చెల్లెలు గర్భఫలం కోసం
22. **పాలేటి వీరయ్య – గుంటూరు**
    వెంకట తాతారావుగారి ఆరోగ్యం కొరకు
23. **కె. త్యాగరాజులు – విశాఖపట్నం**
    నా కుమారుని వివాహం కొరకు
24. **వై. రాజాత్నం – గుజరాత్**
    మేరి వివాహం కొరకు
25. **కె. ప్రియ – విజయవాడ**
    నా రక్షణ నిమిత్తం ప్రార్థించగలరు.
26. **కె. దేవదానము – నెల్లూరు**
    కోర్టు కేసు సమస్య పరిష్కారము కొరకు

# పేదలకు క్రిస్మసు విందు

కనీసం క్రిస్మసు రోజున అయినా కొందరు పేదలకు మంచి భోజనం పెట్టాలి అని దేవుడు మాకిచ్చిన దర్శనానికి అండగా నిలిచే మా ప్రియపాఠకుల కుటుంబాల మీద దేవుని దీవెనలు, ఆశీస్సులు సమృద్ధిగా ఉండాలని మా ఆశ, ప్రభువు కృపాసనం వద్ద మా విజ్ఞాపన.

ప్రతీ సంవత్సరంలాగానే ఈ క్రిస్మసురోజున రాత్రి సమయంలో స్పందన – సేవియర్స్ హార్ట్‌బీట్ పరిచర్యల బృందం వీధులలో సేవ జరిగిస్తూ ఉంది. రోడ్డు ప్రక్కన కనీసం కప్పుకోటానికి దుప్పటి లేనివారికి దుప్పట్లు పంచుతూ, మంచి భోజనాలు అందజేస్తూ వెడుతూ ఉన్నాము. ఓ షాపు ముందు చలికి కాళ్లుచేతులు ముడుచుకుని పడుకునిఉన్న ఓ కుర్రాడు కనిపించాడు. వెంటనే అతనికి ఓ దుప్పటి, వేడి వేడిగా ఓ ఉన్న చికెన్ బిర్యాని ప్యాకెట్టు ఇచ్చి ముందుకు వెళ్లాము. ఆ దుప్పటి, భోజనం అందుకున్న ఆ కుర్రాడు చాలా సంతోషించాడు. అంత రాత్రి సమయంలో కూడా ఆకలితో పడుకున్న అనేకమంది వెంటనే ఆ ప్యాకెట్టు విప్పుకుని ఆవురావురుమంటూ ఆ భోజనాన్ని తింటూఉండటం సహజంగా మేము చూచే దృశ్యం.

అయితే ఈ ఫోటోలో మీరు చూస్తోన్న ఈ కుర్రాడికి రెండు చేతులూ లేవు. కేవలం మోచేయి వరకే ఉండటం ఫోటోలో మీరు గమనిస్తారు. అతణ్ని చూస్తే చాలా జాలి వేసింది. ఎందుకంటే భోజనం ప్యాకెట్టు తీసుకున్న అతను అటు, ఇటు చూస్తున్నాడు. కారణమేమంటే తినటానికి అతనికి చేతులు లేవు కాబట్టి!!! ఆ విషయాన్ని అర్థం చేసుకున్న




**రెండు చేతులూ లేని ఈ కుర్రాడికి మన బృందంలోని సోదరుడు నవీన్ అన్నం కలిపి ముద్దలు చేసి తినిపిస్తున్న దృశ్యం**

మన టీంలోని సోదరుడు నవీన్ 'అన్నం కలిపి నోట్లో పెట్టమంటావా?' అడిగాడు. 'అవును, అన్నట్టు' తల ఊపాడు. అంతే తరువాత జరిగింది మీరీ ఫోటోలో చూస్తున్నారు. మన టీంవారు వెంటనే అతనికి భోజనం పెట్టారు. ఆ చిన్న సాయానికి అతడు ఎంత ఆనందించాడో!! క్రిస్మసు రోజునయినా కడుపునిండా ఓ వ్యక్తికి మంచి భోజనం పెట్టామన్న తృప్తి మనకు దేవుడు ప్రసాదించాడు. దేవునికి స్తోత్రాలు సమర్పిద్దామా?!!!

అలాగే మరో ఉదంతాన్ని మీతో పంచుకోనివ్వండి. నాకు తెలుసు, ఇలాంటి వారు మన దేశంలో కోకొల్లలు ఉన్నారని, అయినా వీరికి మేము సేవచేసినపుడు ప్రభువు మాకిచ్చిన ఆనందాన్ని మీతో పంచుకోవాలని నా ఆశ.

ఈ ఫోటోలో చూస్తోన్న వ్యక్తి రిక్షా తొక్కుతాడు. ఈతనికి ఈ రిక్షా సంపాదన సాధనం మాత్రమే కాదు, ఇల్లు కూడా. ఓ ప్లాస్టికు పరదాలాంటిది పరుచుకుని కనీసం కప్పుకోటానికి దుప్పటికూడా లేకుండా ముగ్గురు చిన్న పిల్లలతో



రోడ్డు ప్రక్కన పడుకుని ఉన్న ఈ దృశ్యం మన టీంవారి కంట పడింది. వెంటనే అక్కడ ఆగి ఆ చిన్న పిల్లలకు దుప్పట్లు కప్పాము. భోజనం చేశారా? ప్రశ్నించారు దేవసహాయం గారు. లేదండయ్యా, జవాబు. వెంటనే మన టీంవారు భోజనం ప్యాకెట్లు అందజేశారు. ఒక్కక్షణం కూడా ఆగకుండా ఆ ముగ్గురు చిన్నపిల్లల్లో ఇద్దరు వెంటనే లేచి ఆదరాబాదరాగా ఆ భోజనం ఆరగిస్తూఉంటే చూచి ప్రభువుని స్తుతించాము. మరోచిన్న బిడ్డ ఆ చలికి దుప్పటి దొరికింది చాల్లే అన్నట్టు దుప్పటిలో ముడుచుకుని పడుకుని ఉండిపోయింది. మన మిచ్చిన భోజనం కనీసం మరుసటిరోజు సాయంత్రం వరకూ పాడైపోకుండా తగుజాగ్రత్తలు తీసుకుని తయారు చేసిన భోజనం, అందుచేత మరుసటిరోజు ఆ చిన్ని బిడ్డ ఆ భోజనాన్ని ఆనందించి ఉంటుందని నమ్ముతున్నాము.

ఒక్కమాట మేము చెప్పగలము. ఇదెంతో ప్రశస్తమైన సేవ, తృప్తినిచ్చిన సేవ. ఈ శ్రేష్టమైన ఆర్థికంగాను, నైతికంగా, ప్రార్థనలోనూ సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక వందనాలు. క్రిస్మసు శుభదినాన ఈ సేవను జరిగిస్తూ ఉంటే ఒక్క క్రిస్మసు రోజే కాదు, ప్రభువు కృపచూపితే ప్రతిరోజు ఇలాంటి సేవ చేయాలని ఓ ఆశ ఉంది. ఆ ఆశనుకూడా ప్రభువు తప్పక తీరుస్తాడు. మా పాఠకులైన మీరు ప్రార్థించండి. ప్రభువును అడగండి, ప్రభువా ఈ పరిచర్యలో నేనేవిధంగా పాల్గొనగలను? నీ చిత్తమేమి? అని. ప్రభువు మిమ్మును ప్రేరేపిస్తే మీ సేవాకానుకలు పంపి ఈ సేవలోని ఆశీర్వాదాలు మీరూ సమృద్ధిగా అనుభవించండి.



**రిక్షా ప్రక్కనే ముగ్గురు చిన్న పిల్లలతో రోడు ప్రక్కన కనీసం కప్పుకోటానికి దుప్పటి లేకుండా పడుకున్న దృశ్యం. పిల్లలకు భోజనపు ప్యాకెట్లు, కప్పుకోటానికి దుప్పట్లు ఇస్తోన్న దైవజనులు దేవసహాయం గారు. ఇద్దరు పిల్లలకు ప్రేమతో అన్నం తినిపిస్తున్న తండ్రి. మరోచిన్న బిడ్డ దుప్పటి గట్టిగా కప్పుకొని నిద్రపోతున్నది.**





రాత్రివేళ పేదలకు దుప్పట్లు, భోజనపు ప్యాకెట్లు పంచటానికి సిద్ధంగా ఉన్న దేవసహాయం గారు బృందం



భోజనపు ప్యాకెట్లు సిద్ధచేస్తోన్న బృందం





రోడ్డు ప్రక్కన కనీసం దుప్పటికూడా లేనివారికి దుప్పట్లు



ఓ ముసలామెకు దుప్పటి, భోజనం ప్యాకెట్టు అందజేస్తున్న సోదరుడు ఎఫ్రాయిం గారు



అంత రాత్రివేళలో కూడా ఆవురావురుమంటూ భోజనాన్ని ఆరగిస్తోన్న కొందరు



లిటిల్ ఏంజల్స్ హోంలోని పిల్లలో ఒకరు దిలీప్ రోడ్డు ప్రక్కన పడుకుని ఉన్న ఓ బాలునికి భోజనం అందిస్తున్నాడు.





# దానియేలు దైవభక్తి

రెవ. యేలూరి ఆశీర్వాదం

క్రీ.పూ 537 - 517 వరకు జీవించెను. దానియేలు 88వ ఏట చనిపోయెను.

దానియేలు ప్రవక్త (మత్తయి 24:15), నీతిమంతుడు (యెహె. 14:14,20)

దానియేలు = దేవుడు న్యాయాధిపతి, (దేవుడు నా తీర్పరి), నీతిని జరిగించు ప్రభువు. బెల్తెషాజరు = ఓ దేవతా రాజును కాపాడు. షద్రకు = దేవుడంటే నాకు భయం, మేషాకు = నా దేవత ముందు నేను దీనుణ్ణి. అబేద్నెగో = నెబోదేవికి సేవకుడు, హనన్యా = యావే కృపామయుడు. అజర్యా = యావే నా సహాయం, మిషాయేలు = యావే లాంటివాడు.

## 2. దానియేలు - మిత్రులు :

బబులోను (బాబెలు) రాజైన నెబుకద్నెజరు దానియేలును బహుగా హెచ్చించి, అనేక గొప్పదానములిచ్చి, అతనిని బబులోను సంస్థానమంతటి మీద అధిపతినిగాను, బబులోను జ్ఞానులందరిలో ప్రధానునిగాను నియమించెను. దానియేలు రాజుసన్నిధిని ఉండెను.

మాదీయ పారశీక రాజైన దర్యావేషు 120 మంది అధిపతులను నియమించి, వారిపైన ముగ్గురిని ప్రధానులనుగా నియమించెను. ఆ ముగ్గురిలో దానియేలు ముఖ్యుడు. ఈ దానియేలు అతిశ్రేష్ఠమైన బుద్ధిగలవాడై ప్రధానులలోను, అధిపతులలోను ప్రఖ్యాతి నొందియుండెను.

నెబుకద్నెజరు కుమారుడైన బెల్షస్సరు దానియేలునకు ఊదారంగు వస్త్రము తొడిగించి, బంగారపు హారము వేసి, ప్రభుత్వము చేయుటలో అతడు 3వ అధికారి యని చాటించెను.

ఈ దానియేలు దర్యావేషు ప్రభుత్వ కాలమందును, పారసీకుడగు కోరెషు ప్రభుత్వ కాలమందును వర్ధిల్లెను. కోరెషు ఏలుబడిలో మొదటి సంవత్సరము వరకు జీవించెను. (క్రీ.శ. 538).

## 3. దానియేలు - మిత్రులు :

దానియేలు యూదా గోత్రమునందలి యొక గొప్ప వంశస్థుడు. క్రీ.శ. 605లో యూదా రాజగు యెహోయాకీము యేలుబడి లో 3వ సం॥మున బబులోను రాజగు నెబుకద్నెజరు యెరూషలేమును ముట్టడించెను. అతడు చెరగొని తెచ్చిన అనేకులలో దానియేలు, హనన్యా, మిషాయేలు, అజర్యాలు. వీరు ఇశ్రాయేలీయుల రాజ వంశములలో ముఖ్యులు. లోపము లేని సౌందర్యమును, సకల విద్యా ప్రవీణతయు జ్ఞానమును గలిగి తత్వజ్ఞానము తెలిసినవారై 3 సం॥ల తర్వాత కల్దీయుల విద్య, భాష నేర్చుకొని రాజునగరునందు అర్హులై నిలువ దగిన బాలురు వీరు.

పదిదినములు శాఖాహార భోజనం తినినను వీరి ముఖములు రాజు భోజనం, ద్రాక్షారసం పానం చేసిన వారి ముఖముల కంటే సౌందర్యము గాను, కళగాను ఉండెను. దైవాజ్ఞకు విధేయులైనందున, (భయభక్తులు కలిగియున్నందున) దేవుడు వీరికి జ్ఞానమును, సకల శాస్త్రప్రవీణతయు, వివేచనయు అనుగ్రహించెను. దానియేలు తనమిత్రులకు కూడ ఉన్నత పదవులు (న్యాయవిచారణ కర్తలు) నిప్పించెను.

జ్ఞానవివేకముల సంబంధమైన ప్రతి విషయములో వీరు తన రాజ్యమందంతట నుండు శకున గాండ్రకంటెను, గారడీ విద్యగలవారందరి కంటెను పదియంతలు దానియేలు అతని మిత్రత్రయం శ్రేష్ఠులైరి.

దానియేలు దైవభక్తిని గూర్చియు అతని కలలదర్శనముల భావములు క్లుప్తముగ పరిశీలింతము.

## 4. దానియేలు

1. దేవుడు జ్ఞానమును సకలశాస్త్ర ప్రవీణత వివేకమునిచ్చె అందరి కంటె 10 అంతలు శ్రేష్ఠుడైన దానియేలు నెబుకద్నేజరు, బెల్షస్సరు, దర్యావేషు, కోరెషుల కాలములోను ప్రధానిగ ఉన్నతపదవిలో నుండెను.
2. దానియేలు పరిశుద్ధ దేవతల ఆత్మ గలవాడు (4:18)
3. అతి శ్రేష్ఠమైన బుద్ధిగలవాడు (5:12,6:3)
4. నమ్మకస్థుడు (6:4)
5. ప్రార్థనాపరుడు (6:10,2:17,18)
6. జీవంగల దేవుని సేవకుడు. (6:20)
7. ప్రవక్త, నీతిమంతుడు (మత్తయి 24:15), యెహె. 14:14)
8. దేవుని దృష్టికి నిర్దోషి ( 6:22)
9. దేవునికి బహు ప్రియుడు.(10:11,18-19)
10. కలలు, భావములు చెప్పినవాడు
11. దర్శనములు కనినవాడు.
12. తన మిత్రులకు కూడా ఉన్నతపదవుల నిప్పించిన నిస్వార్థపరుడు, మంచి మిత్రుడు, అసూయలేనివాడు, తన్నుతాను తగ్గించు కున్నవాడు.
13. సింహాల బోనుకైనను నెరవక దైవభక్తి కలిగినవాడు.
14. రాజభోజనము త్యజించి, ఆహారవిషయ ములలోను నీతి తప్పనివాడు.(1:12-16)

## 5. ఆయా సంఘటనల కాలములు :

క్రీ.పూ 587 – దానియేలు అతనిమిత్రులు చెరగొనిపోబడిరి.

క్రీ.పూ. 605 – 562 బబులోను చక్రవర్తి నెబుకద్నెజరు

క్రీ.పూ. 582 రాజు కలకనెను.

క్రీ.పూ. 580 ముగ్గురు మిత్రులను అగ్ని గుండంలో వేసిరి.

క్రీ.పూ. 579లో రాజు (నెబుకద్నెజరు) చెట్టుకల భావం తెలిపెను.

క్రీ.పూ. 578 లో రాజు పశువుగా మారి అడవిలో సంచరించెను.

క్రీ.పూ. 571 లో (7సం॥రాల తర్వాత) రాజుకు శాపవిమోచన కలిగెను.

క్రీ.పూ. 555-539. నెబుకద్నెజరు కుమారులైన నలుగురిలో చిన్నవాడైన బెల్షస్సరు పాలన.

క్రీ.పూ. 539 అక్టోబరు 13వ తేదీన బెల్షస్సరు హతుడాయెను. మా దీయ పారసీక రాజైన దర్యావేషు రాజాయెను.

క్రీ.పూ. 532 లో దానియేలును దర్యావేషు సింహాలబోనులో వేయించెను.

క్రీ.పూ. 537 – 517 వరకు దానియేలు జీవించెను తన 88వ ఏట వృద్ధాప్యంలో మరణించెను.

## 6. రాజుకల – భావము :

క్రీ.పూ. 582 లో బాబెలు రాజైన నెబుకద్నెజరు ఒక కల కనెను. కాని ఆ కలను మరచిపోయెను. కలను దాని భావమును చెప్పకున్న జ్ఞానులందరిని సంహరించెదననెను. దైవజ్ఞానియైన దానియేలు పూజించు దేవుడు మర్మములను బయల్పరచెను. నీ దేవుడు దేవతలకును దేవుడు అని రాజు ఒప్పుకొనెను. దానియేలు పరిశుద్ధాత్మ పూర్ణుడు, భక్తిపరుడు.

నెబుకద్నెజరు కల – దాని భావం. క్రీ.పూ. 587).

1. తల – బంగారం – బబులోను సామ్రాజ్యం క్రీ.పూ. 625 – 539)



2. భుజము,చేతులు వెండి – మాదీయ పారశీక సామ్రాజ్యం. క్రీ.పూ.539 -331)
3. ఉదరం – కంచు – గ్రీకు సామ్రాజ్యం. (క్రీ.పూ. 331-30)
4. కాళ్ళు – ఇనుము – రోమా సామ్రాజ్యం. (30-397 క్రీ.శ.)

పాదాలు – ఇనుము బంకమన్ను. ఒకదానినొకటి పొసగని రాజ్యం (ఇనుము,బురద కలవు)

చేతిసహాయం లేని ఒకరాయి – భూతలమంత పెద్దదై ఆ రాజ్యములనన్నిటను (ఆలోపములన్నిటిని) పగులగొట్టెను అది యేసుక్రీస్తు రాజ్యం. ఆ రాజుల కాలములో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యమును స్థాపించును దానికెన్నడికి నాశనము కలుగదు. ఆ రాజ్యము దాని పొందిన వారికి గాక మరెవరికి చెందదు. ఆ రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును. అది యుగయుగములు నిలుచును.

**దర్శనములు :**

నరుకబడిన వృక్షమును గూర్చి స్వప్నము. దాని భావము తెలియజేయబడెను. 4 మృగములు, మనుష్యకుమారుని గూర్చిన దర్శనము. బల్యర్పణ నివారణ, పరిశుద్ధస్థలమును అపవిత్రపర్చుట, నీతి స్థాపనకు ముందు 70 వారములు గడువవలెనను దర్శనం. కోరెషు పాలనలో 3వ ఏట ఆ రాజ్య వినాశనమును గూర్చి, దైవ ప్రజలకు హింస మనుష్య కుమారుడును క్రీస్తుకు బిరుదు, యెరుషలేం నాశనం. దానియేలు 7:2-7,ఆ యా రాజ్యములను విరోధించు ఈ లోకరాజ్య సముదాయము, అంత్యకాలము, సాతాను మూర్తిని గూర్చియు, న్యాయ తీర్పును గూర్చినవి. దానియేలు గ్రంథమందు గ్రీకు పదములు వ్రాయబడెను.

70 ఏండ్ల చెరకాలం ముగియుసరికి మెస్సీయా రాజ్యము, యెరుషలేం తిరిగి కట్టబడుట దానియేలునకు దర్శనమందు దేవుడు తెలిపెను. నోవహు, దానియేలు, యోబు వంటి నీతిమంతులున్నను, వారు తమ నీతిచేత తమ్మును తామే రక్షించుకొందురు (యెహె. 14:14) ప్రభువు త్వరగా వచ్చుచున్నాడు. సిద్ధపడుదము గాక. ఆమేన్!

చదవండి ! పుస్తక పరిచయం చదివించండి !!!

**వధింపబడిన దేవుని గొర్రెపిల్ల**



శ్రీమతి యన్. లిల్లీభాస్కర్ గారు రాసిన అమూల్య గ్రంథం. ఇందులో క్రీస్తు జననం, మరణ పునరుత్థానాలు, సిలువపై యేసు పలికిన ఏడు మాటల వివరణ, పన్నెండు మంది శిష్యుల జీవిత చరిత్ర, మాతృమూర్తి ప్రేమ మొదలైన అంశాలను రచయిత్రి చక్కగా వివరించారు. రానున్న క్రిస్మస్ ఈస్టరు దినాలలో దైవజనులు, విశ్వాసులు ధ్యానించడానికి వీలుగా 40 ప్రసంగాలతో తయారు చేయబడినాయి. ప్రతి ఒక్కరు చదువవలసిన గ్రంథం. యం.ఓ.లు పంపవలసిన అడ్రస్

**పేజీలు 200.**
**వెల : 40/- రూ॥లు**
**(పోస్టేజితో కలిపి)**

**శ్రీమతి యన్. లిల్లీభాస్కర్ గారు**
**నెహ్రూ నగర్ కాలనీ, విశాఖపట్నం - 2.** ఫోన్ : (0891) 2566958

యం.ఓ.ఫారంలో వున్న కూపన్‌పై మీ అడ్రస్ తప్పని సరిగా రాయండి.

యువ స్పందన

# యౌవనుల యెడల దేవుని ప్రేమ

శ్రీమతి. ఎ. నిర్మలా మాథ్యూస్

ఒక తల్లి కుమారునికి బైబిల్ యిచ్చి నీవు ఎక్కడకు వెళ్ళినా ఈ బైబిల్ నీ దగ్గర వుంచుకో అన్నదట. ఆ కుమారుడు ఎక్కడకు వెళ్ళినా బైబిల్ జేబులో పెట్టుకొని వెళ్ళేవాడట. అతడు సైనికుడు. ఒకసారి యుద్ధం ఘోరంగా జరుగుతుందట. చాలా మంది సైనికులు కూలిపోతున్నారు. ఈ యువకుడు కూడా పడిఉన్నాడట. అప్పుడు అతని దగ్గరకు వెళ్ళి చూస్తే అతని జేబులో నుండి ఒక గుండు దూసుకెళ్ళి బైబిల్లో కీర్తనలు 91:7 దగ్గరకు వెళ్ళి ఆగిపోయిందట. అక్కడ బైబిల్ తెరచిచూస్తే. నీ ప్రక్కను వేయిమంది పడినను, నీ కుడిప్రక్కను పదివేలమంది కూలినను అపాయము నీ యొద్దకు రాదు. అని ఉన్నదట. ఎంత ఆశ్చర్యం? బైబిల్ అతనిని రక్షించింది. దేవునికి స్తోత్రములు. ఆయువకుడు తన తల్లి చెప్పిన మాటకు విధేయత చూపి, బైబిల్‌ను ప్రేమించి తన దగ్గర ఉంచుకొన్నందువలననే బ్రతికాడు. మరణము తప్పించుట ప్రభువైన యెహోవా వశము. (కీర్తనలు 68:20).

1. ప్రభువైన యెహోవా నా రక్షణదుర్గము. యుద్ధ దినమున నీవునాతలను కాయుదువు. (కీర్తనలు 140:7)

2. నా ప్రాణము మంటిని హత్తుకొనుచున్నది. నీ వాక్యముచేత నన్ను బ్రదికింపుము. (కీర్తనలు 119:25)

3. నీ వాక్యము నన్ను బ్రతికించియున్నది. నా బాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది. (కీర్తనలు 119:50)

పై మూడు వాక్యభాగాలు ఆ యువకుని పట్ల నెరవేరెను.

**ప్రియమైన తల్లులారా!**

పైన చెప్పబడిన ఆ తల్లి తన కుమారునికి బైబిల్‌ను ఇచ్చి అతని ప్రాణమును మరణము నుండి రక్షించినది. మనము మన బిడ్డలకు ఏమి ఇస్తున్నాము? వారి పుట్టినరోజులకు విలువైన బంగారు, వెండి వస్తువులను బహుమతిగా ఇస్తుంటాము. కానీ (కీర్తనలు 119:72; యోబు 22:25) వాటి కంటే ఎంతో విలువైన బైబిల్‌ను ఎప్పుడైనా ఇచ్చామా? ఇప్పటి నుండియైనా మన బిడ్డలకు బైబిల్‌ను బహుమతిగా ఇస్తూ క్రీస్తును వారి హృదయంలో చేర్చుకొని వాక్యానుసారంగా జీవించమని, వారికి ఉపదేశించాలని హృదయ పూర్వకంగా కోరుచున్నాను. యూదులు వారి బిడ్డలకు12 సం॥ వచ్చిన వెంటనే మోషే వ్రాసిన ధర్మ శాస్త్రము (ఆదికాండము నుండి ద్వితియోపదేశ కాండము వరకు) తప్పక అందరిచేత కంఠత చేయించేవారట. మరి ప్రస్తుతం మన 12సం॥ల బిడ్డలు కనీసం 10 ఆజ్ఞలు (నిర్గమ కాండం 20:3-17) బైబిల్‌లోని 66 గ్రంధాలు (ఆదికాండము నుండి ప్రకటన వరకు) వరుసగా కంఠత చెప్పగలరా? ఇప్పటి నుండియైనా కంఠత చేయించుటకు తీర్మానించుకుందాం.



యోహాను1:1 ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను. వాక్యము దేవుడై యుండెను.

యోహాను 1:12 ఆ వాక్యమే క్రీస్తు. వాక్యమును ప్రేమించి హృదయంలో ఉంచుకొన్నట్లైన క్రీస్తును ప్రేమించి హృదయంలో ఉంచుకొన్నట్లే అని గ్రహించాలి.

ప్రియమైన యౌవన బిడ్డలారా! ప్రభువు మీయందు ఎంతో ప్రేమ గలిగి మీ కొరకు బైబిల్‌లో ఎన్నో వాక్యభాగములు పరిశుద్ధాత్మ ద్వారా వ్రాయించెను. వాటిని గమనించి చూడగలము. వాటిని చదివి, వాటి ప్రకారం జీవించుటకు తీర్మానించుకొనండి. సామెతలు 23:22 నిన్ను కనిన నీ తండ్రి ఉపదేశము అంగీకరించుము. పైన మనము చదివిన యువకునివలె తల్లి ఉపదేశముకూడా అంగీకరించుము)

1 తిమోతి 4:12 : యౌవనమును బట్టి ఎవడును నిన్ను తృణీకరింపనియ్యకుము గానీ, మాటలోను,(ప్రవర్తనలోను ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను విశ్వాసులకు మాదిరిగా ఉండుము.

2 తిమోతి 2:22 : నీవు యౌవనేచ్ఛలనుండి పారిపొమ్ము. పవిత్ర హృదయులై ప్రభువునకు ప్రార్ధనచేయు వారితో కూడా నీతిని, విశ్వాసమును ప్రేమను సమాధానమును వెంటాడుము.

ప్రసంగి 11:9 యౌవనుడా నీ యౌవనమందు సంతోషపడుము, నీ యౌవనకాలమందు నీ హృదయమును సంతుష్టిగా ఉండనిమ్ము, నీ కోరిక చొప్పునను, నీ దృష్టియొక్క యిష్టము చొప్పునను ప్రవర్తింపుము. అయితే వీటన్నిటిని బట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చునని జ్ఞాపకముంచు కొనుము.

విలాప. 3:27 : యౌవనకాలమున కాడి మోయుట నరునికి మేలు.

కీర్తనలు 119:9 : యౌవనులు దేనిచేత తమ నడత శుద్ధిపరచుకొందురు? నీ వాక్యమును బట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుటచేతనే గదా? కీర్తనలు 119:11 : నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను. (వాక్యం మనలను పాపము చేయనివ్వడు).

యోసేపు జీవితం మనం గమనించిన యెడల, చిన్న తనం నుండి దేవునియందు భయభక్తులు కలిగియున్నందున ముందు జరుగబోవు విషయాలను దేవుడు కలల ద్వారా బయలుపరచినాడు. అసూయచేత అన్నలు చంపాలని గోతిలో పడవేసినప్పుడు ప్రభువే అతనిని రక్షించాడు. తన యౌవనంలో పోతీఫరు ఇంట్లో, తల్లిలాంటి పోతీఫర భార్య పాపము చేయుటకు శోధించినప్పుడు శోధనకు లొంగక పారిపోయి జైలు పాలయ్యాడు. అయిననూ ప్రభువు యోసేపును విడువక ప్రేమించి, ఆశీర్వదించి ఐగుప్తుకు అధిపతిగా చేసి ఎంతో హెచ్చించెను. యోసేపు యౌవనేచ్ఛల నుండి పారిపోయెను. వాక్యంను తన హృదయంలో ఉంచుకొన్నందున వాక్యం పాపం చేయనివ్వలేదు. దేవునికి స్తోత్రం. యేసుక్రీస్తును కూడా ఈ లోకంలో ఉన్నప్పుడు సాతాను శోధించెను. కానీ, ప్రభువు వాక్యముచేత సాతానును జయించెను.

ప్రియ యౌవనబిడ్డా! నీవు కూడా సాతానును జయించుటకు వాక్యమనే ఆత్మ ఖడ్గమును ధరించమని కోరుచున్నాను. అట్టికృప దేవుడు నీ కనుగ్రహించి నిన్ను దీవించును గాక ఆమేన్ !!!

మారిన జీవితాలు

# నా కాళ్ళను లేడి కాళ్ళుగా జేసి....

శ్రీమతి. దీప, M.Com., (Phd)

*(**శ్రీమతి గ్రేస్ విజయ** గారు ప్రచురించిన **ఈ తరంలో యేసు సాక్షులు** నుండి ఎడిట్ చేయబడింది)*

స్పందన పాఠకులకు ప్రభువు నామమున మీకు శుభములు. నా పేరు దీప. భక్తిగల క్రైస్తవకుటుంబంలో ఆధ్యాత్మిక వాతావరణంలో పెరిగాను. నాన్నగారు శ్రీ నూతలపాటి సుందరరావు గారు. NMDC కంపెనీలో కెమిస్ట్‌గా పనిచేశారు. అమ్మ – దేవకృప, స్థానిక కళాశాలలో పి. డి గా చేశారు. ప్రస్తుతం నేను M.com పూర్తి చేసికొని పి.హెచ్.డి. పూర్తి చేస్తున్నాను.

అందరిలా నేను రెండు కాళ్లతో నడిచే జ్ఞాపకాలకు నోచుకోనందుకు చాలా బాధపడేదాన్ని. ప్రభువే నన్ను ఆదరిస్తున్నాడు. నా అంకవైకల్యము నేను చేరుకోవాల్సిన గమ్యానికి అడ్డుగా రానీయక నాకు అండగా నిలిచిన నా ప్రభువు స్తోత్రార్హుడు.

నాకు 18 నెలల ప్రాయంలో విపరీతమైన జ్వరం వల్ల పోలియో అటాక్ అయి నా మెడనుండి క్రింది శరీరభాగమంతా స్పర్శ కోల్పోయి, పక్షవాతానికి గురైయ్యాను. ఓ గ్రుడ్డిదానిలా, చెవిటి దానిలా, గొంతు పోయి బ్రతికున్న శవంలా ఉన్నాను. అలా ఆరు నెలలు గడిచిపోయాయి. డాక్టర్ల పరీక్షలను బట్టి నా వ్యాధికి వైద్యం లేదని అర్ధమయింది.

'దేవుడు అన్నీ చోట్ల ఉండలేడు కాబట్టి అమ్మనాన్నలను ఉంచాడు' అంటారు. ఆ మాటలు నా జీవితంలో ఎంతైనా వాస్తవం. ఎంతో నేర్పుతో, ఓర్పుతో మా అమ్మ నాన్న నన్ను చూచుకున్న విధానం ఈ ప్రాణమున్నంత వరకూ మరచిపోలేను. అయితే తల్లి మరచినా, తండ్రి విడిచినా విడు వని ప్రభువు నను వీడక, నాకు అండగా కొండగా నిలిచిన నా ప్రభువు సదా రుణస్తు రాలను. "నా కృప నీకు చాలును, దీపా!" అనే మెల్లని స్వరాన్ని నా జీవితమంతా వినే కృపనిచ్చి, సజీవుల లెక్కలో నన్నుంచారు.

నాటి నా స్థితి ప్రాణమున్న కూరగాయ వంటిది. అలాంటి అనారోగ్యంతో జీవితం గడిపేస్తానని ఏనాడు నా తల్లిదండ్రులు ఒప్పుకునేవారు కాదు. ప్రభువు బాగు చేస్తారు. పరిస్థితి మెరుగు పడుతుందనే విశ్వాసంతోనే ముందంజ వేసేట్టు సాయపడ్డారు. అద్భుతం, దేవుడు నన్ను స్వస్థపరచాడు. అయితే కాళ్లు రాలేదు. మా అమ్మనాన్నల్లో ప్రభువుంచిన ఆశాజ్యోతి క్రమేణా ప్రజ్వరిల్లి మహా జ్వాలగా నాలో జీవాన్ని నింపి, నిరీక్షణతో జీవితాన్ని కాంక్షించే క్రీస్తుగల వ్యక్తిగా నిలిపింది. యెషయా 40:31 యెహోవా కొరకు ఎదురు చూచువారు నిజంగా నూతన బలాన్ని పొందుతారు. అలసట, సొమ్మసిల్లటం దూరమవుతుంది.

ప్రియపాఠకులారా, నేనీరోజున రెండు చేతుల క్రింద, చంక కర్రలనుపయోగించి నడువగలుగుతున్నాను. ఒక కాలు పూర్తిగా సన్నగాను, బలహీనంగానే ఉన్నది. నా కాలికి కృత్రిమ తొగుగు ఉంటుంది.



నేను యం. కాం వరకూ చదివాను. మంచి కంపెనీలో ఉద్యోగం చేస్తూ పి. హెచ్‌డి కూడా చేస్తున్నాను. నా విధి నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహించటం ప్రభువు చూపే అద్భుత కృప. ప్రభువును స్వంత రక్షకుడిగా అంగీకరించక మునుపు దేవుడి మీద ఎన్నో నేరాలు మోపేదాన్ని. దేవుడు పక్షపాతి, అన్యాయస్తుడు. ఎందరో ఆనందంగా గడుపుతూ ఉంటే నన్నే ఎందుకిలా చేశాడు? అని వాపోయేదాన్ని. నిరాశా నిస్పృహలు నన్నావరించగా, న్యూన్యతా బావాలు చుట్టుముట్టి, ఆధ్యాత్మిక దృక్పదాన్ని కోల్పోయి కన్నీటి ప్రవాహంలో జవాబురాని, జవాబులేని ఒంటరి రాత్రులు అనేకం గడిపాను. జీవితాన్ని శపించుకోని క్షణం లేదు. 20 సం॥ రాలు నిండకముందే నా శరీరంలో ఎన్నో ఆపరేషన్లు జరిగాయి. నా బాల్యమంతా మంచంలోనే గడిపాను. నిరాశతో, నిర్జీవంగా గడిపిన చేదు అనుభవాలు.

అయితే అమ్మనాన్న నాకు విద్యనేర్పించాలని పట్టుబట్టారు. భూజాలమీద మోసుకుని స్కూల్లో దింపేవారు. తోటి విధ్యార్దుల మధ్యలో దీన స్థితినెదుర్కోవటం నన్ను చాలా బాధించేది. అయితే దేవుని కృప నన్ను వీడ లేదు. నాకు ప్రవేటు పాఠాలు చెప్పే టీచర్ కుమారి జాయ్‌జాన్ గారు రెక్కలులేని దేవదూత, నా జీవితాన్ని ఎంతగానో ప్రభావితం చేసింది. ప్రస్తుతం ఆమె సంపూర్ణ సేవలో ఉన్నది.

"దీపా!, నిరాశనుండి నిరీక్షణతో జీవించుటకై ప్రభుని ఆశ్రయించి ప్రార్ధించు. నీ హృదయ భారాన్ని ఆ దేవుని పాదాలకర్పించు ప్రతిదినము నీకు మార్గాన్ని చూపి వెలుగైన దైవవాక్యాన్ని పఠించు" యివే మా టీచరుగారు పదే పదే చెప్పే మాటలు. అంతేకాదు ప్రతిదినం పాఠాలు నేర్పుటలో ప్రముఖాంశం నన్ను ప్రశ్నించటం.

"దీపా!, ఈ రోజు దైవ గ్రంధపఠనంలో నిన్ను ప్రభావితం చేసిన వాక్యభాగమేది?" జవాబు చెప్పక తప్పదంలేదని గ్రహించి ఆమె కొరకైనా చదవాలని బైబిలు చదువుట ఆరంభించాను. నన్ను ఆకర్షించిన వాక్యభాగాలు

1) యోబు 9:10 లెక్కలేనన్ని అద్భుతక్రియలు ఆయన చేయుచున్నాడు.

2) జకర్యా 9:12 రెండింతలు మేలు చేయువాడు.

3) హగ్గయి 2:9 ఇది మొదలుకొని నిన్ను ఆశీర్వదింతును. మానవుడు గ్రహింపలేని గొప్పకార్యాలు చేయువాడు. దేవుడేననియు ఘనుడుగా బయలుపర్చుకోగల సమర్ధుడు గనుక ఉత్సహించి సంతోషించాలనీ యోవేలు కడవరి వర్షాన్ని కొట్లలో ధాన్యాలు సమృద్ధిగా నింపే వాడనియు లెక్కలేని అద్భుతాలు చేయువాడని సంఖ్యా 6:23-26 ప్రభువు అందరి జీవితాల్ని దీవించి కాపాడువాడనియు ఆయన సన్నిధి ప్రకాశింపజేసి సమాధానం కలుగజేయు వాడని వాక్యధ్యానమే కాక మా యింటికి వచ్చు భక్తుల ప్రభోదాలు, నేను చదివిన గొప్పభక్తుల జీవిత గాధలు నన్ను తాకాయి. రక్షణ స్థిరత గూర్చి మా అక్క వాణి నేను ఆధ్యాత్మిక ధ్యానంలో కలిసి పంచు కొనుట ద్వారా రక్షనానుభవాన్ని పొందుకొని ప్రభువుతో క్రీస్తు రక్తాన్ని ఆశ్రయించి పాపక్షమాపణ ద్వారా స్వీయ రక్షణకునిగా అంగీకరించాము.

ప్రియ చదువరీ, నా విన్నపము ఒక్కటే, నావలె నీవు కూడా జీవితమనే సముద్రనీటిపై నడవాలి. నీ కన్నీరు వృదా చేయకు. ఒక్కొక్క కన్నీటి బొట్టుకు వెల ఉందని గుర్తుంచుకో!. 2000 సంవత్సరాల క్రితము క్రీస్తు సిలువలో కార్చిన పవిత్రమైన ప్రతి రక్తపు బొట్టు, విమోచన క్రయధనము మరియు విలువగలది. నాకు బాప్తీస్మ అనుభవం ఒక వింత అనుభవం. కన్నీటి లోయలో కష్టాల నిదిలో కీర్తించి పాడు కృపనిచ్చువాడు నా రక్షకుడే. జీవిత సమస్యలకు

నిలయము లోకాశలు, చెడుకోరికలు, తృప్తి లేని భావనలే. అవిశ్వాసులలో జోడుగా నుండరాదనే విలువైన పాఠాన్ని గ్రహించాను. ఆత్మీయంగా ఉజ్జీవంగా నిలవాలంటే విశ్వాసుల సహవాసం విలువైనదని నమ్మాను. నేనైతే ప్రపంచంలో విశ్వాసుల సముద్రంలో ఒక చిన్న నీటి బొట్టును మాత్రమే నని గ్రహించాను.

వివాహము నాపట్ల అసాధ్యమని ఆ తలంపు రానీయని రోజుల్లో నా వివాహమొక అద్భుతము. తల్లిగా ప్రభువు దీవించారు. కీర్తన (4సం॥) ఇమ్మానుయేలు (1 సం॥) నా జీవితానికి ఆశా జ్యోతులు లక్షల కొలది సాక్షాలు చెప్పుటకు తగిన వాగ్ధానాలు నాకున్నాయి. మాటల కూర్పుగా నేనీమాటలు వ్రాయుట లేదు. ప్రతిమాట ప్రతి అనుభవం నా గుండెల్లోనుండి ఎగిరి వచ్చిన అక్షరాల కూర్పు. నా జీవితంలో దావీదు యోనాతాను పట్ల చూపిన ప్రేమను మెఫీబోషెతు నంగీకరించి నావలె కుంటివాడినను, రాజు తన భోజనపు బల్ల వద్ద బ్రతుకు దినములన్నియు ఉండువని సెలవిచ్చిన రీతిగా దేవుడు నా పట్ల దయచూపించి నేడు రాజులైన యాజక గుంపులో నన్ను జ్ఞాపకము చేసికున్నాడు.

కీర్తనలు 18:32,37 నాకు బలము ధరింపజేయువాడు దేవుడే ఆయన నా కాళ్ళను జింకల కాళ్ళవలె చేయుచున్నాడు. నా పాదముల చోటు విశాలపరచి, నా చీల మండలము బలపరచి అనేక స్థలాల్లో ప్రభు సాక్షిగా జీవించు కృపనిచ్చారు. ఇమెయిల్ ద్వారా ప్రభువుకు సాక్షిగా ఉంటున్నాను.

అందరివలె నడువలేని నన్ను కొందరిలో మిన్నగా జ్ఞానాన్నిచ్చి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణురాల్నిగా మంచి ఉద్యోగార్హతలు పొంది, నేడు సమర్ధవంతంగా జీవించే కృపనిచ్చారు. కాళ్ళు లేని నాకు ప్రభువు తనకాళ్ళ శక్తి నిచ్చి ఆత్మీయంగా నడిపించి నా కాళ్ళను లేడి కాళ్ళుగ చేసి ఉన్నత స్థలాల్లో నిలుపు తున్నారు.

హబక్కుకు 3: యెహోవా యందానందించు కృపనిచ్చి నాదు నాళ్ళను లేడి కాళ్ళుగా చేయువాడు నా ప్రభువే.

ప్రియ చదువరీ, నా జీవిత సాక్ష్యం నీకు ప్రోత్సాహాన్నిచ్చి ప్రభువుతో సన్నిహితులుగా సాగిపోవాలనే నా ప్రార్ధన. ప్రభు ప్రేమ మనల్ని ఆదరించి నడిపించుగాక ఆమెన్. హల్లెలూయా.



కీ.శే. శ్రీమతి దబ్బా లలిత కుమారి

### అమ్మ స్మృతికి గుర్తుగా.....

డిసెంబరు స్పందనలో తెలియజేసినట్టుగా సోదరులు ప్రకాష్ గారు అన్యలలో నుండి రక్షింపబడి, ప్రభువునందు నిద్రించిన తమ తల్లి శ్రీమతి దబ్బా లలిత కుమారి గారి స్మృతికి గుర్తుగా లిటిల్ ఏంజల్స్ హోం పిల్లల సేవకు కానుక కొత్తబట్టల కోసం పంపారు.

తమ మాతృమూర్తి ఫోటో స్పందనలో ప్రచురించాలని పాఠకులందరూ తమ కోసం ప్రార్ధించాలంటూ కుమారులు ప్రకాష్‌గారు, ప్రవీణ్ గారు కోరుకుంటున్నారు. దేవుడు ఈ కుటుంబమును సమృద్ధిగా దీవించును గాక!

– ఎడిటర్



# బైబిలు సిద్ధాంత సత్యాలు



*(గత సంచికలో 'యేసు క్రీస్తు వెయ్యేండ్ల రాజ్యము' పాఠములో 4 అంశం'రాజ్యమునందుండెడి పరిస్థితులలో మూడు చదువుకున్నాము. నాలుగునుండి ఈ సంచికలో ప్రచురిస్తున్నాము.)*

4. మనుష్యుల భాషలలో గల బాబెలు శాపము తొలగించబడును. జనముల మధ్యగల అడ్డంకులు తొలగింపబడును. జనులందరును ఒకే పవిత్రమైన భాషను మాట్లాడుదురు. ఆ భాషలోనే దేవుని స్తుతించి మహిమ పర్చుదురు. జెఫన్యా 3:9.
5. ఇశ్రాయేలు నిరీక్షణకు, శతాబ్దముల తరబడి వారు చేసిన ప్రార్ధనలకు జవాబుగా రాజ్యము స్థాపించబడును ఇశ్రాయేలీయులు పాలస్తీనాను తిరిగి చేరుకొందురు. అభివృద్ధి చెంది విస్తరించుదురు. ప్రజలందరిలో మిక్కిలి ఘనత నొందుదురు. యిర్మియా 16:14-16; 31:1-9; యెహెజ్కేలు 36:36:24-28.
6. మోసయుక్తమైన పనులకు రాజ్యములో తావుండదు. ఎందుకనగా సైతాను బంధించబడి పాతాళములోనికి త్రోయబడును. క్రీస్తు విరోధి మరియు అబద్ధ ప్రవక్త అగ్ని గుండములో ఉందురు. ప్రకటన 20:1-3. మనుష్యులు క్రీస్తుతో ధన్యకరమైన, సన్నిహిత సంబంధ సహవాసము గలిగి జీవింతురు, ఆనందముతో ఆయనను సేవింతురు.
7. ఈ రాజ్యము ద్వారా, తన కుమారుడు న్యాయవంతుడను విషయము దేవుడు సృష్టించబడిన వారందరి ఎదుట బహిరంగముగా చాటును. ఒకప్పుడు ఆయన ఈ భూమి మీద తృణీకరింపబడి, విసర్జింపబడి, సిలువ వేయబడినాడు. ఇప్పుడు ఆయన దానిని విమోచించి రాజులకు రాజై పరిపాలించు చున్నాడు. ప్రతి మోకాలు ఆయన ఎదుట వంగును. ప్రతి నాలుక ఆయనను ఒప్పుకొనును, ప్రతి నామమునకు పైనామము ఆయనకు గలదు ఫిలిప్పీ 2:9-11. వెయ్యేండ్ల కాలము ముగిసిన పిదప "దేవుడు సర్వములో సర్వమగు నిమిత్తము". ఎవరి నుండి అయితే ఆయన రాజ్యమును పొందినాడో ఆ తండ్రికే మరల ఆయన దానిని అప్పగించును. 1 కొరిం. 15:24-28.

## 75వ పాఠము – కడపటి తీర్పు

*(ఈ పాఠములో మొత్తం నాలుగు అంశాలున్నాయి. ఈ సంచికలో మొదటి అంశం మాత్రమే ప్రచురిస్తున్నాము. మిగతా వచ్చే సంచికలో)*

**(1) సైతాను ద్వారా జరిగెడి చివరి తిరుగుబాటు. ప్రకటన 20:7-10**

***(2) ఆకాశమును భూమియు గతించి పోవుట (3) ధవళమైన మహా సింహాసనము ఎదుట జరిగెడు చివరి తీర్పు (4) అంతిమ తీర్పు మరియు తీర్పు నొందినవారి అంతిమ గమ్యము***

"మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను, ఆ తరువాత తీర్పు జరుగును."
హెబ్రీ 9:27

*"నీ కాఠిన్యమును మార్పు పొందని నీ హృదయమును అనుసరించి ఉగ్రత దినమందు, అనగా దేవుని న్యాయమైన తీర్పు బయలుపరచబడు దినమందు నీకునీవే ఉగ్రతను సమకూర్చుకొనుచున్నావు. ఆయన ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చును. రోమా 2:5-6.*

పాపము దైవిక తీర్పునకు గురియగును. పడిపోయిన పాపులైన మానవులు మరియు దేవునిమీద తిరుగుబాటు చేసిన దూతలు దేవుని శిక్షకు అర్హులు. తన పరిశుద్ధతను, నీతినిబట్టి దేవుడు పాపమునకు తీర్పు తీర్చును. తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా ఆయన యిట్టి తీర్పు తీర్చును. ఎందుకనగా ఆయన మనుష్యకుమారుడు. యోహాను 5:22-27. వ్యక్తులకు, పట్టణములకు, రాజ్యములకు, మరియు మానవత యంతటికి దేవుడు ఎట్లు తీర్పు తీర్చునో బైబిలు వివరించుచున్నది. దేవుని తీర్పుగా నోవహు దినములలో జలప్రళయము వచ్చినది. తమ మిక్కిలి దుర్మార్గతను బట్టి సొదొమ మరియు గొమొఱ్ఱా పట్టణములు దేవుని ద్వారా నాశనము చేయబడినవి. తమ భయంకర పాపములను బట్టి కనాను దేశములను సమూల నాశనము గావించవలయునని ఇశ్రాయేలీయులు శోధింపబడినారు. ఇశ్రాయేలీయులు అష్సీరియాకు చెరగొని పోబడుట మరియు యూదా బబులోను దేశమునకుచెరగొని పోబడుట యనునవి దేవుని కఠినతీర్పులు, ఎందుకనగా ఆయన ప్రజలు విశ్వాస భ్రష్టులైనారు.

ఒక తీర్పు దేవుని వాక్యములో ప్రత్యేక రీతిగా అగపడుచున్నది. అదేదనగా కల్వరి యొద్ద జరిగెడు తీర్పు. అచట దేవుని కుమారుడు శ్రమపడి పాపియైన మానవునికి మారుగా చనిపోయినాడు. ఇచట దేవుడు పరిశుద్ధ నీతిని బట్టి మానవుని పాపమునకు తీర్పు తీర్చినాడు. మరియు మితిలేని ప్రేమను బట్టి పాపియైన మానవునికి ప్రాయశ్చిత్త మనుగ్రహించినాడు. 2కొరిం. 5:21; రోమా 5:8 యెషాయ 53:4-5.

రావలసిన దైవిక తీర్పులు ఇంకను ఉన్నవి. సంఘము పైకెత్తబడినప్పుడు, క్రీస్తు న్యాయపీఠము యెదుట తీర్పు నొందును. 2కొరింథి 5:10. మహా శ్రమ తర్వాత భూమిమీదనున్న రాజ్యములకు తీర్పు తీర్చబడును. అప్పుడు యేసు క్రీస్తు తన రాజ్యమును స్థాపించును. మత్తయి 25:31-46.

ఆ తర్వాత ప్రకటన 20:11-15లో చెప్పబడిన చివరి తీర్పు మిగిలియుండును. అది సాధారణముగా మహా ధవళ సింహాసనము ఎదుట జరిగెడి తీర్పు అని పిలువబడుచున్నది.

(మిగతా వచ్చే సంచికలో)

**బైబిలును క్రమంగా చదవాలి. బైబిలు సారాంశమంతా నేర్చుకోవాలి అనే ఆశగల వారికి " బైబిలు సిద్దాంత సత్యాలు" ఎంతో ఉపయోగపడుతుంది. నేడే మీ కాపీ తెప్పించుకోండి. స్పందన చందాదారులకు సగం ధర 30 రు. లకే అందుబాటులో ఉంది.**



# గేయాలు - కవితలు

## యేసు కిరణం

అందరిడెందంబున
నెలకొని యున్న దేవా
కరుణామృతము కురియ
చేయు ప్రభువై విశ్వమంతా
నిండియున్న నీ దివ్య మహిమ
కాంచన సౌరభ తేజంబున
ప్రకాశించు దేవాది దేవా
నీచరణములు నమ్మినవీడి
పోవుపాపములన్ని యుత్రుటిలో
నీ చిరునగవు వెన్నల కిరణమై
అంధకారము తొలగివెలుగు నిచ్చు
యేసునామంబు కన్న సాటిలేదు జగతిన

*రచన : కొవూరు వెంకటేశ్వర ప్రసాదరావు, కందకూరు, ప్రకాశంజిల్లా*

## వేకువ చుక్క

*దుష్టుల ఆలోచన చొప్పున నడువ వద్దు*
*పాపుల మార్గమున నిలవ వద్దు*
*అపహాసకులతో అసలు కూర్చుండ వద్దు*
*అప్పుచెప్పాలి ప్రభువుకి మన పద్దు*
*ఎలా గడపాలి ఈ పొద్దు*
*ఆలోచన రావడం కద్దు*
*అదిగో, అదిగో నీతి మార్గం కనిపిస్తోంది*
*జ్యోతి మార్గం తెరచియున్నది*
*అదే నాకు పర్వదినం - నా రక్షణ దినం*
*తెలుసు కున్నాను ప్రభువు మార్గం*
*నేర్పించాడు ప్రభువే తన మార్గం*
*ఉదయించాడు నా హృదిలో వేకువచుక్కలా!*
*హల్లెలూయా ఆమెన్*

*రచన : డి. షాలేము కుమారి, హైదరాబాద్*

## శ్రీయేసు బోధామృతం

ఖచ్చితముగ బట్ట కట్టబెట్టును కద !
కనుక ఏమి తిందుమనుచు నెపుడు
ఏమి తాగవలయు ఎట్టి గుడ్డలు కట్ట
వలయునంచు మీకు వలదు చింత.
**మత్తయి 6:31**

అన్యజనులు వీటి యన్నింటి విషయమై
చింత మదిని చాలచేయగలరు
ఇవియె అన్ని మీకు యిట్టెకావలె నంచు
మీదు మేర తండ్రి కిదియె తెలియు.
**మత్తయి 6:32**

కాన మీరు మొదట కాంక్షించి వెదకుడి
పరమరాజ్య పదము మరియు నీతి
అప్పుడన్ని కూడ అందించబడు మీకు
ఎరుక పరచినాడు యేసుసామి.
**మత్తయి 6:33**

చింత రేపు గూర్చి చేయవద్దు. అదియె
సరిగ చూచు దాని సంగతులను
ఏ దినాన కీడు ఆ దినానికి చాలు
ఎరుక పరచినాడు యేసు సామి.
**మత్తయి 6:34**

తీర్పు ఎపుడుగాని తీర్చకూడదు మీరు
తీర్పు మిమ్ముగూర్చి తీర్చబడదు
మీదు తీర్పుబట్టి మీకు తీర్పుండును
ఎరుక పరచినాడు యేసు స్వామి
**మత్తయి 7:1**

*రచన : కెయండి. హెన్రీ, మదనపల్లి*

**మీకు గేయాలు, కవితలు రాసే తలాంతులను దేవుడు ప్రసాదించాడా? అయితే స్పందన మీకు స్వాగతం పలుకుతోంది. మీ రచనలు పంపండి. ప్రచురణ యోగ్యమైతే తప్పక ప్రచురిస్తాము.**

ప్రియ దేవుని సేవకులు

## జి. జాన్ (రేడియో జాన్ గారు)

# మహిమ ప్రవేశం

బ్రదర్ జి. జాన్ గారు, రేడియో జాన్‌గా అందరికీ సుపరిచితులు. 1932 డిసెంబరు 22 న కడప జిల్లా కమలాపురం నందు జన్మించారు. ఏలియాస్, జ్ఞానమ్మ గార్ల తలిదండ్రులు వృత్తిరీత్యా ఉపాధ్యాయులు, కష్టజీవులు. పిల్లలను ఎంతో భయభక్తులలోను, క్రమశిక్షణలోను పెంచారు.

కమలాపురంలోనే హైస్కూలు విద్యను ముగించి కాలేజీ చదువులకోసం గుంటూరు ఎ.సి కాలేజిలో చేరారు. యువకునిగానున్నపుడు ఆటపాటలలో, రచయితగా మంచి తలాంతులను సంపాదించారు. కాలేజీ చదువులు ముగించే రోజుల్లోనే ప్రభువును స్వరక్షకునిగా అంగీకరించి రక్షణ అనుభవాన్ని కలిగి బాప్తిస్మంలో సాక్ష్యమిచ్చారు.


1958 – ఆల్ ఇండియా రేడియో, హైదరాబాద్‌లో ప్రోగ్రామ్ డైరెక్టరుగా పనిచేయటం ప్రారంభించారు

సోదరి ఉర్మిళగారితో 1960 ఫిబ్రవరి 8న వివాహమయింది. నూతనంగా నిర్మింపబడిన హెబ్రోను–హైదరాబాద్‌నందు బ్రదర్ భక్తసింగ్ గారు చేసిన మొట్టమొదటి వివాహమది. ***'యెహోవా నా బలమా, యధార్థమైనది నీ మార్గం'*** అనే పాటను తన పెళ్లిక ఓ సాక్ష్యంలా బ్రదర్ జాన్ గారు రాశారు. దేవుడు జాన్ దంపతులను దీవించి ఇచ్చిన బహుమానం ఇద్దరు కుమారులు సామ్యుల్, అషీల్ కుమార్తె షిలోహు.

1964లో ఆల్ ఇండియా రేడియోకు ప్రోగ్రామ్ ఎక్జిక్యూటివ్‌గా రాజీనామా చేసి సువార్త ప్రకటించే ఫీబా రేడియోలో డైరెక్టరుగా చేరారు. తన జీవిత కాలమంతా రేడియోద్వారా వారు చేసిన సేవకు అది ప్రారంభము.

1967 –హైదరాబాద్‌లో జరిగే అఖిల భారత పరిశుద్ధసమాజకూడికలలో ప్రసంగించారు. అప్పటి అంశము 'యెహోవాయందలి ఆనందము',





నాటినుండి దేవుడు వారిని ఇండియాలోను, యూరప్, అమెరికా దేశములలో వినియోగించు కున్నారు.

1968–70 – హాంగ్‌కాంగ్ దేశంలో 'మాస్ కమ్యూనికేషన్స్' అనే ప్రత్యేక విద్యను అభ్యసించారు. తన రేడియో పరిచర్యకు సహాయంగా ఉంటుందనే ఉద్దేశ్యంతోఈ కోర్సును చేశారు. ఆ రోజుల్లో బైబిలు బోధకులుగా హాంగ్‌కాంగ్‌లో బహుబలంగా వాడబడ్డారు.

1970–72 – అమెరికాలోని న్యూయార్క్ రాష్ట్రంలో ఒస్వేగాలో 'ఎడ్యుకేషనల్ కమ్యూనికేషన్'లో యం. యస్ చేశారు. ఆ చదివే రోజుల్లోనే ప్రతివారం స్థానికంగా బైబిలు తరగతులు నిర్వహించేవారు. ఈ బైబిలు తరగతులు అమెరికాలోని అనేక కుటుంబాలకు ఆశీర్వాదకారణ మయ్యాయి.

1973–75 – బెంగుళూరులో మకాం ఉంటూ తమ రేడియో పరిచర్యను వివిధ రేడియో స్టేషన్లు రేడియో శ్రీలంక లాంటి అనేక స్టేషన్లు ద్వారా విస్తరింపజేశారు. 'దైవోపదేశాలు' 'బైబిల్ సమయం' 'ఆరాధన సమయములు' అని వేరు వేరు కార్యక్రమాలుగా ఉండేవి.

1975 –రేడియో విశ్వవాణిలో మిషనెరీగా పనిచేసే సోదరులు హెన్రీ పెట్కర్ గారు బ్రదర్ భక్తసింగ్ గారిని ప్రతివారం రేడియో సందేశాలు ఇవ్వమని అడిగారు. బ్రదర్ భక్తసింగ్ గారు "అందుకు సరిగ్గా సరిపోయే వ్యక్తిని మీకు



పరిచయం చేస్తాను' అని చెప్పి వెంటనే సోదరులు జాన్ గారికి టెలిగ్రామ్ ఇచ్చి ట్రాన్స్‌వరల్డ్ రేడియో స్టేషన్ ద్వారా బైబిలు క్లాసులు తీసుకోవాలని కోరారు. ఈ అడుగు జాన్ గారి రేడియో పరిచర్యలో మరో మైలు రాయి. ఆ విధంగా దైవజనులు భక్తసింగ్ గారిని రేడియో పరిచర్య అభివృద్ధి చెందటంలో వినియోగించుకున్నారు.

1975–90 – రేడియో పరిచర్య కొనసాగిస్తూనే బెంగుళూరులో ఉన్న స్థానిక సంఘం హెర్మోనులోని ప్రతి కార్యక్రమంలో ఎంతో విరివిగా పాల్గొనేవారు. రేడియో పరిచర్య ద్వారా ఎంతో మందికి సువార్తనందించ గలిగారు. ఆ కారణంగా అనేక ప్రాంతాలలో వేలాది ప్రజలకు దేవుని వాక్యాన్ని బోధించటానికి ఓ మంచి అవకాశం దొరికింది. ఆ అవసరతను గుర్తించిన బ్రదర్ భక్తసింగ్ గారు తన ప్రార్థనా సహకారాన్ని బ్రదర్ జాన్ గారికి ఎప్పుడూ అందిస్తూనే ఉండేవారు.

1992 – అమెరికా దేశానికి తమ మకాం మార్చారు. అమెరికాలో అనేక సంఘాలలో దాదాపుగా అమెరికాలోని ప్రతి రాష్ట్రంలో దేవుని వాక్యాన్ని బోధించారు.

1999 – అమెరికాలోని చికాగోలో "చికాగో బైబిలు సహవాసము" అని ఓ సంఘాన్ని ప్రారంభించారు. దేవుని మహాకృపను బట్టి కొందరు నమ్మకమయిన విశ్వాసులతో ఈ పరిచర్య ఇంకా కొనసాగుతూ ఉన్నది.

2007 – జనవరి 11, 2007 న ప్రభువుతో ఉండటానికి ఈ లోకాన్ని విడిచి వెళ్లారు.

చివరగా, బ్రదర్ జాన్ గారు అనేక వేలమందికి ప్రియమైన బైబిలు బోధకుడు. ఆయన బైబిలు బోదనలు చాలా లోతుగా ఉన్నా అదే సమయంలో చాలా సామాన్యంగాను ఎంతో ప్రభావంగలవిగాను



ఉండేవి. విన్న వేలాది ప్రజలు సంతోషంతో దేవుని వాక్యాన్ని అంగీకరించి, విధేయులయ్యేవారు. బ్రదర్ జాన్ గారు రాసిన పాటలు కొన్ని **'ఆనందముగా యెహోవా నీ క్రియలన్నీ' 'యేసు ప్రభుని స్తుతించుట ఎంతో ఎంతో మంచిది' 'యెహోవా నా బలమా, యధార్థమైనది నీ మార్గం'**లాంటి పాటలు ప్రపంచ వ్యాప్తంగా అనేక గృహాల్లోను, సంఘాల్లోను వివిధ భాషలలో నేటికీ పాడుకుంటూ ప్రభువును మహిమ పరుస్తున్నారు. 42 సంవత్సరాల తన సేవా జీవితంలో రేడియో పరిచర్య ద్వారా అనేక వేలమంది ప్రజలకు దేవుని వాక్యాన్నందించారు.

బ్రదర్ భక్తసింగ్ గారు జాన్ గారిని ఎంతో ప్రేమించేవారు, పరిచర్యలో ఎంతగానో ఉపయోగించుకునేవారు, చాలా ఆప్యాయంగా, ప్రేమతో "రేడియో జాన్" అని పిలిచేవారు. సాత్వికులు, దేవుని వాక్యం కోసం ఆకలిగల విశ్వాసులు, సేవకులు జాన్ గారిని ఎంతో ప్రేమించారు, ఆయన సహవాసం కావాలని ఆయన వాక్యపరిచర్య చేయాలని ఎంతగానో కోరుకునేవారు.

బ్రదర్ జాన్ గారి ప్రియ కుటుంబము – సోదరి శ్రీమతి జాన్, సామ్యుల్, షిలోహు, అషీల్. జాన్ గారి స్వంత సహోదరులు, సహోదరీలు, కుటుంబ సభ్యులకు ఇది తీరని లోటు. వారికే కాదు మనకందరికీ ఇది పెద్ద లోటే!

అయితే ఆయన వెళ్లిపోవటం ఆయనకు లాభము. ఎందుకంటే జాన్‌గారు ఇప్పుడు ప్రభువుతో ఉన్నాడు కనుక. ఆ ప్రభువే ఆయన్ను రక్షించు కున్నాడు, తన పనికి పిలిచి 'నా జత పనివాడు' అన్నాడు. దేవుని మార్గాలు ఉన్నతమైనవి. కీర్తన 18.30. బ్రదర్ జాన్‌గారి ప్రియమైన కుటుంబం కోసం మీ నిత్యప్రార్థనలు కోరుచున్నాము.

**– బ్రదర్ జి. దేవరాజు,**

**అమ్మోను ప్రార్థనా మందిరం**

# క్లుప్త ప్రసంగాలు

బ్రదర్. జాన్ పాల్ సౌదీఅరేబియా

**ప్రాణము**

ఆది 9:16 నిత్యనిబంధనము.
నిర్గమ 4:19 నీ ప్రాణము వెదుకుదురు.
లేవి 17:14 రక్తము సర్వదేహము.
న్యాయ 19:8 ప్రాణము బలపరచుకో.
యోబు 33:28 విమోచించియున్నాడు
కీర్తన 26:9 పాపులతో నా ప్రాణము.
సామె 13:4 సోమరి ఆశపడును గాని.

**చిన్నది**

ఆది 24:16 దాహము తీర్చు చిన్నది.
నిర్గ 2:8 తల్లిని పిలిచిన చిన్నది.
2రాజు 5:2 వ్యాధిని బాగుచేసిన చిన్నది.
రూతు 2:5 యౌవ్వనురాలు భక్తిగలది.
ఎస్తేరు 2:9 దయ పొందిన చిన్నది.
మార్కు 6:2 ప్రాణము తీసిన చిన్నది.
లూకా 8:55 బాగుపడిన చిన్నది.

**కాపరి**

ఆది 4:5 మిక్కిలి కోపము వచ్చి.
1రాజు 21:4 నగరునకు పోయి.
యోనా 4:1 యోనా కోపగించుకొని.
2రాజు 5:11 కోపం వచ్చి.
మత్తయి26:8 శిష్యులు చూచి.
లూకా 15:28 లోపలికి వెళ్ళనొల్లక.
మార్కు 10:14 యేసు చూచి.

**గాడిద**

యెష 1:3 తెలుసుకొనెను.
సంఖ్య 22:28 తిరుగబడితివి.
1సమూ 9:3 తప్పిపోయినవి.
1సమూ 25:19 ముందుగ పోవుడి
న్యాయ 1:14 అతనిని ప్రేరేపించెను.
జెకర్యా 9:9 రాజు నీతిపరుడును.
మార్కు 11:7 ఆయన దానిమీద కూర్చొనెను.

**నిబంధన**

ఆది 9:12 గురుతు ఇదే
ఆది 17:2 అతనితో చెప్పెను.
నిర్గ 34:13 జాగ్రత్తపడుము.
యెహో 24:25 ఆ దినమున ప్రజలతో
యోబు 31:1 నా కన్నులతో
కీర్తన 89:28 నా కృప నిత్యము.
కీర్తన 132:11ఆయన మాటతప్పని
మత్తయి26:28 నిబంధన రక్తము.


## FAITH BAPTIST BIBLE COLLEGE


Peechinamughal Road, P.O. Iringole – 683 548, Ernakulam Dist., Kerala.
Phone : 0484 - 2203834, 2525994 e-mail: sammolly @ satyam. net.in
Invites application from believers for the follwing theological training:

| COURSE | DURATION | QUALIFICATION |
|---|---|---|
| Bachelor of Theology | 4 years | SSLC Pass |
| Bachelor of Religious Education | 4 years | SSLC Pass |
| Bachelor of Ministry | 4 years | SSLC Pass |
| Bachelor of Divinity | 2-3 years | B.Th, B.A. or equivalent |
| Bachelor of Religious Education | 2-3 years | B.R.E. B.A. or equivalent |
| Bachelor of Ministry | 2 years | B.Th, B.R.E. B.A. equivalent |

New students must arrive by June 1st, 2007. ◂ Six -story building hostel for men, women ◂ A large library 1) Qualified teaching staff ◂ Excellent spritual atmosphere Computers, Bible softwares, 110 Journals, ete. Current enrollment 230 from 15 states ◂ Last date for application May 1st, 2007. ◂ Send Rs. 30/- by M.O. for application forms to the Registrar, Faith Bable College.




# ఫిబ్రవరి గళ్ళ నుడికట్టు



**సూచనలు:**

1. స్పందనలో ప్రింట్ చేసిన గ.ను.క. లోనే పంపాలి. వేరుగా పంపినవి స్వీకరింపబడవు.
2. పూర్తిచేసిన గ.ను.క. లు ఫిబ్రవరి 20 లోపు మాకందేటట్లు పంపాలి.

పూర్తి చేసి పంపిన వారి పేరు:..........................................................................
కోడ్ నెం: ...........................ఫోన్ నెం..................................................

**అడ్డం :**

1. అన్ని విషయములలో మీకు - - - చూపితినని చెప్పెను.(పౌలు)
2. "- - యిప్పుడు నీ మాట చొప్పున సమాధానముతో నా దాసుని పోనిచ్చు చున్నావు సుమయోను.
3. బుద్ధి - - -ల సర్వసంపదలు ఆయన యందే గుప్తములై యున్నవి.
5 తన భక్తుల - -ణము ఆయన దృష్టికి విలువైనది.
6 ఆయన చాలా సంగతులు - - మాన రీతిగా చెప్పెను.
7. - - - మీతో చెప్పునది చేయుడి. కానా వివాహములో యేసు తల్లి మరియ.
9. నిన్ను గూర్చియు నీ బోధన గూర్చియు - -త్త గలిగి యుండుము. తిమోతికి పౌలు హితవు"
11. దేవుని సత్యము- -త్యమునకు మార్చి సృష్టికర్తకు బదులుగా సృష్టమును పూజించిరి.
13. ఎవడైనను మాట యందు తప్పనియెడల అట్టివాడు - - -లేనివాడై తన సర్వ శరీరమును స్వాదీన మందుంచుకొన శక్తిగల వాడగును."

14. క్రీస్తు యుక్త కాలమున భక్తిహీనుల కొరకు – –పోయెను.

15. ఫిలిప్పిలో ఉన్న క్రీస్తుయేసు నందలి– – –పరిశుద్ధులకు...

17. ఆ దినము ––స్మాత్తుగా మీ మీదికి ఉరి వచ్చునట్లు వచ్చును.

18. గుణవతియైన భార్య – – – కన్నా విలువైనది.

23. జ్ఞానులకును, వివేకులకును ఈ సంగతులను – – – చేసి పసిబాలురకు బయలుపరిచావని నిన్ను స్తుతించు చున్నాను.

24. మీ పాపములు రక్తమువలె ఎఱ్ఱని వైనను అవి – – –వలె తెల్లనివగును.

25. మీరు – – – –లె వివేకులను, పావురములవలె నిష్కపటులునై యుండుడి.

27. నా – – నీకు చాలును.

28. రాజైన దావీదును శపించినవాడు– –

**నిలువు :**

1. విగ్రహము నిర్మించువారందరూ – – వంటి వారు. (యెషయా)

4. – – యైన మూలరాయి. యేసుక్రీస్తు.

5. హెచ్చువాటియందు– – – – – తగ్గువాటి యందు ఆసక్తులై యుండుడి. రోమా.

7. నీ ఇంటిని గూర్చిన – – –నన్ను భక్షించు చున్నది.

9. నీ దృష్టికి వేయి సంవత్సరములు...రాత్రి యందలి యొక – – వలే నున్నవి.

10. దావీదు రాజు – – – ప్రవేశించి యెహోవా సన్నిధిని కూర్చుండి ఈలాగున మనవి చేసెను. (2. సమూయేలు)

15. ఆయనను ఆరాధించువారు ఆత్మతోను – – – తోను ఆరాధించ వలెను.

16. – – – కొరకు కాచుకొను చున్నాము గాని అది లభించుట లేదు.

17. – – – –విస్తరించుట చేత అనేకుల ప్రేమ చల్లారును.

19. అన్నివిషయములలో – – – గా ఉందుము.

21. "దిగువకు" వ్యతిరేక పదం – – –

22. మన ప్రభువైన యేసుక్రీస్తును శాశ్వత మైన – – – ప్రేమించు వారందరికిని కృప కలుగును గాక!

26. మీలో ఎవరి నాశనము విషయమై నను నేను – – ని కానని నేడు మిమ్మును సాక్ష్యము పెట్టుచున్నాను. (పౌలు)




శ్రావ్యమనోహరంగా, వీనులకు విందుగొలిపేలా, మీ ఆత్మలకు ఆశీర్వాదం కలిగించే ఈ పాటలు మీరు తప్పక వినాలి.

ఈ రోజే మీ కాపీ తెప్పించు కోండి.

**విరాళము ఒక్కో సి.డి (రిజిస్టరు పోస్టుతో కలిపి రూ.100/-)**